# సంచలనాత్మకమైన కథలు కథానికలు

యథార్థాలకు, నగ్నసత్యాలకు అద్దంపట్టే యమ్మనూరివారి కలంనుండి
జాలు వ్రారిన శిల్పకథా రాజముల సుమమాల


వర్ధమానరచయిత్రి
యమ్మనూరు విజయశ్రీ






## అంకితం

దేశానికి ఇద్దరి కొడుకులను, దేశానికి రక్షకుడి
గాను, దేశానికి శిక్షకుడిగాను తీర్చిదిద్దిన తల్లి.
గౌ॥ కమ్మవారిపల్లి లక్ష్మీనారాయణరావుగారి ధర్మపత్ని
అన్నపూర్ణమ్మగారి కుటుంబ సభ్యులకు నమస్సుమాంజులలు

అమ్మ అనే పదానికి అర్థం నిర్వచనం
అన్నపూర్ణమ్మ
అందమైన ఆకారానికి మమకారానికి ప్రతి రూపం
అమ్మ అన్నపూర్ణమ్మ
అమ్మను మరపించి, అనుబంధాన్ని
పెంచి అక్కున జేర్చెడి
అమ్మా। అత్తమ్మా , అన్నపూర్ణమ్మా
నా కిష్టమైన అమ్మా ఇదిగో నెచ్చిద మీ కుటుంబానికి
ఈ పుస్తకంబు అంకితం.

–౦–

# కృతజ్ఞతలు

నే వ్రాసెడి ప్రతి, కవితా, కథా

స్రవంతిలో ద్రోణాచార్యునివోలే

నౌజ్జనై, సాంఘిక, దార్మిక

ఆధ్యాత్మకంబున

నువ్వు ఆదిశంకరుడవై

నువ్విచ్చెడి సలహా, సందేశంబులన్

నాకు, వేదవాక్కులని తలంచి.

నన్ను ''అమ్మా'' అని పలచిన మీ

సంస్కారానికి, నేను సమస్కారముచేసి

డాక్టర్ కె రమా అరవిందరావుగారికి నే యిచ్చెద

మీ కివిగొ నా కృతజ్ఞతా నమస్సుమాంజులులు.

ఊటుకూరి, వారింటి వజ్రం

విజ్ఞానియైనా, విఱ్ఱవీగని

వినయ సంపన్నం

విద్యార్థులకున్న, అజ్ఞానంబున్

దొలగించి

విజ్ఞానంబున్, వివేకంబున్

నేర్పడి

వినయ సంపన్నుండైన, సజ్జనుండైన

సభాపతి అన్నా।

మీ కివిగొ నాకృతజ్ఞతా నమస్సుమాంజులులు.

....................

నా అమ్మతర్వాత, నాకమ్మవై

నా లక్షల, అక్షరంబులన్

జూచి, లోక్యంబుతో

నాలోని, లోతు, పాతులన్

నాకున్, తెలివిగా తెలియ చేసేడి
నామేనమామ
యాధాటింటివారి బిడ్డ, రవి మామా। మీ కివిగో
నాకృతజ్ఞతా నమస్సుమాంజులులు.

................

నీ పలుకే, నాకు చిలకపలుకు
ఆపలుకే, పలుకున్
నా కలంబున, కులికి, వొలుకు
కవితాంమృతంబున్
నాకన్న బిడ్డవోలే, నేకనని నువ్వు
ఆదిశేషుండవై
నన్నెల్లప్పుడు, కంటికి రెప్పలా నా
కవితాస్రవంతిలో కాపాడే
నాగరాజా। నీ కివిగో నాకృతజ్ఞతాభివందనములు.

...........

□

## మనవి

నేను వ్రాసిన ఈ సంచలనాత్మకమైన కథలు, కథానికలలో ఏమైన తప్పులున్నచో వాటిని జాతి, మత, బేదములేక వయ్యస్సుతో నిమిత్తములేక యవరైన సరే యేమైన సరే (మంచివిగాను, సరియైనవి వున్నచొ) మీరిచ్చే సలహాలను మనసావాచా కర్మణ త్రికరణ శుద్ధితొ పాటిస్తానని మనవిచేసుకొంటున్నాను.

అందరు మీ యింటి ఆడబిడ్డగా బావించి ఎమైన తప్పులున్నచొ క్షమించి సహృదయంతొ నన్నాదరస్తారని కొరుకుంటాన్నానేను.

విషయసూచిక


1) థ్యాంక్యూ అమ్మమ్మా

2) అమర ప్రేమ

3) స్వంత ఇల్లు ఏది ?

4) స్వంత మనుష్యులు ఎవరు ?

5) ఒక మంచి మాట.

## ప్రార్థన

శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాంతయే

సరస్వతీ నమస్తుభ్యం వందే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా
పద్మపత్రవిశాలాక్షి పద్మ కేసర వర్ణిని
నిత్యం పద్మాలయా దేవి సామాంపాతు సరస్వతీ
భగవతి నిశ్శేష జాడ్యాపః

శ్రీమత్పయోనిధి నికేతన చక్రపాణె
భోగీంద్రభోగ మణిరంజిత పుణ్యమూర్తే
యోగీశ శాశ్వత శరణ్యా భవాబ్ధిపోత
లక్ష్మీనృసింహ మమ దేహి కరావలంబమ్

**Retired College Teachers' Association (RCTC)**

Madanapalle Unit, Regn. No. 1719 / 99

S. Naga Bhushanam

**President**
Dr. K.M. Krishna Murthy

Vice- President

Dr. V.K. Sanbhapathy

**Secretary**
C. Jangamaiah

**Treasurer**
**Executive Committee :**

G. Anjaneyulu Naidu

K. Siva Prasad

Dr. B. Gopal Reddy

Dr. B. Narayana

V. Noor Mohammed

Dr. C.S. Prabhakar Naidu

Yammanuru Vijayashree, ABHYUDAYA RACHAYITHRI ki, subhaseessulu, Samajam lo mrugyamina manavatha viluvalu patla mee aavedana mee rachana vyasangamlo prasphutama thelusthundi.Aalochanalu mendu, samaja pariseelana adbhutham.Kalaniki padunu pettandi. Samajaniki patina cheeda peedalanu vadalinche keetaka nasinuluga mee aksharalanu malachandi.

Abhinandanegalu. Eega neevu. Vardhamaana racha ithri alla, pramukha racha ithri yagi bittiddeera. Prayathnavannu bittade munduvarasi. Vijaya nimmade alve.

Shubham.

Dr. V.K. Sabhapathy.

**Yadati Ravikumar**

Smt. Vijayshree's Writings mirror her perceptions of life in her own inimitable style. She prefers to be didactic. One will not fail to notice in her writings her boldness, passion and convection. That she has already endeared herself to a section of the reading community is an ample proof of her innate writing abilities. However, she has miles to go to impress upon knowledgeable readers. I wish her all success in her endeavour to be a fine writer.

Regards,

**Yadati Ravikumar**

**Aravinda Rao**

Thank you amma,

Your books though small, are quite sensitive and appealing. It is a good effort by you to inculcate good values in society. Women have been the greatest teachers in the world. I wish all the best for your continued good work.

Prof. Dr. K. Nagraj Rao

Hearty congratulations amma.  Now you are no more Vardhamana Kavayitri. You have elevated to the status of established kavayitri conquring the hearts of Telugu and Kannada brothers.

All the best and hearty congratulations.

Regards,

Nagaraj

Dr. B.S. Ajay Kumar

Professor, Dept. of Mech, BIT

Thanks you Amma,

The short stories written by Smt. Vijayashree conveys the moral and ethics message to the community in perceivable manner.

The Language is Lucid, simple and easy to diest. Women is the first teacher for any kid from his cocoon stage to hatching stage. I Wish her success in her endeavor.

Lakshmi S.Rao,

Teacher.

In my opinion this book is a collection of message-full stories. The book gives strong and worthy messages to the society and to the people to think and change their mindset. Each story gives us in depth message. As a teacher I find these stories conveying the society the universal truths in real lives.

The writer, Smt Yammanuru Vijayashree's messages will give strength and hopes to those who are depressed and distressed.

The writer is an all rounder- a poet, a dramatist, an artist, lyricist and above all a person with society- consciousness and bent upon to do some good to the society. This book is very worthy with high quality and low cost. It is a small book with profound messages, easy to read and finish before finishing a final coffee sip.

Very happy to listen telugu songs. Poetry written by a soft hearted, down to earth human being, I have come across Smt. Vijayashree aunty. The telugu poetry is as sweet, as meaningful as the poet herself is by her kind, helping nature. I wish this poetry, songs become beautiful songs which is her dream. I wish all the very best and success to you aunty.

Singer Rajesh

Sudheer S.B Sanchalan Magazine

Through this story you have given one best message to all young generation. Whatever the wordings u have been used are v nice.& especially last few lines are extraordinary. Thanks for giving such a wonderful story...

All the best and hearty congratulations.

Regards,

Sudheer Balaji

Hi Vijayakka,

Congratulations! I really liked the Navaratnalu ... They are simple, easy to read, and reminded me of the sumati sathakalu.

Please continue your passion for writing. It is awesome.

With namaskarams and best wishes,

Sreekanth

## మనసులోని మాట

నా మనసులోని భావాలను నా అనుభవంలో చూచిన ఎంతో మంది జీవితంలో నడచిన సంఘటనలను దృష్టిలో నుంచుకొని సమాజానికి ఏదైనా నావంతు వుడుతా భక్తితో సేవచేయాలనేదే నా ఆశ.

నేను ఒక లోకజ్ఞానం లేని వ్యక్తిని

మనుష్యుల జీవితాలలో భగవంతుడు 4 రకాల జీవితాలను వరాలుగా ప్రసాదించాడు అవి.

బాల్యము – ఏమి తెలియని వయసు.

కౌమారము–తెలిసి, తెలియని వయసు.

యౌవ్వనము–పొగరుతో నిండి తెలిసి తప్పుచేసి, అహంకారముతో మెరిసే వయసు.

వార్థక్యము–పొగరు, అహంకారములణగి పరులపైన ఆధార పడే వయసు.

వీటిని నాల్గింటిని దృష్టిలో నుంచుకొని, మనిషి జీవితంలో ఏ విధంగ మార్పు జరుగుతుంది అప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకొంటే బాగుంటదన్న విషయాలను నాకు తెలిసిన పరిదలొ ఈ పుస్తకంలో కథల రూపంలో పొందపరచాను.

(ఈ పుస్తకంలోని కథలలొ ఏవైనా తప్పులున్నచొ నన్ను క్షమించమని కొరినాను మీ ఇంటి అమ్మగ భావించి.)

వీటిలో రాసినవి మీకు ఒప్పులుగ కనబడినచొ నా పుస్తకము ఆదరించి మనవత్వాంన్ని మనుష్యత్వాన్ని రక్షించి సమాజాన్ని రక్షించే రక్షకులుగా ఎదుగి నడుంకట్టి నిలబడండి.

మీ శ్రేయోభిలాషి

యమ్మనూరు విజయశ్రీ

# థ్యాంక్యూ అమ్మమ్మా




ప్రపంచంలో, అమ్మ, అమ్మమ్మ అని పలికే మాటలలో వుండే మాదుర్యమ్ అప్యాయతాను బంధాల విలువలు అనంతమైనది. ఆనందమైనది, అది అతీతమైనది. మాటలతో చెప్పలేని పరమ పవిత్రమైన ప్రేమబంధములు.

అందుకే మనము దేశములో ఎక్కడ పయనించిన, అక్కడ ఎవరైన, వయసుమళ్ళినవారు మనకు కనబడితే మన ప్రమేయం లేకుండానే అమ్మా, అమ్మమ్మ అని పిలవడం ఒక ఆనవాయితి అయిపోయింది.

అమ్మకు అమ్మమ్మకు వావివరసలతో సంబంధంలేదు. అందుకే ఈ కథలో 5 సంవత్సరాల పసిబిడ్డ వివేక్ నా నమ్మను తెలిసి తెలియని వయస్సులో వుండడం వల్లపిల్లల జతలో ''థ్యాంక్యూ అమ్మమ్మ'' అని పిలవడం జరిగింది.

# థ్యాంక్యూ-అమ్మమ్మ

సంక్రాంతి సెలవలు రావడం వల్ల పిల్లలందరు చట్టా, పట్టాలేసుకొని, తమ, తమ లగేజీలతో దిగబడడంతో యల్లంతా సందడీగాను కోలాహలంగాను, గందరగోళంగాను తయారైంది. ఒక్క ఐదు నిమిషములలో యిల్లపీకి పందిరి వేసినట్లైంది.

వంటగదిలో జానకమ్మ వంటచేస్తూంది. పిల్లల్లందరూ ఒక్కసారిగా వంటగదిలోనికి దుసుకుపోయారు.

అంజలి, ఆదిత్యలు అమ్మమ్మ అని చెయ్యిలాగుతు రా అమ్మమ్మ యిలారా మళ్ళీవంట చేస్తువుగాని, అని రెండు చేతులు పట్టుకొని కుర్చిలో కూర్చోపెట్టారు జానకమ్మ కూతురి బిడ్డలు.

అంతలో హఠాత్తుగా అమ్మమ్మా అంటూ వివేక్ జానకమ్మ కొడుకు రాజశేఖర్ కొడుకు పిడుగులా వచ్చి రెండు చేతులతో అమ్మమ్మా అంటూ కళ్ళుమూసేశాడు.

నానమ్మ, ఎవరో తెలుసుకో!, అంటూ జానకమ్మ బుగ్గమీద ముద్దు పెట్టేశాడు 5 ఏళ్ళ వివేక్. పిల్ల బడవా వివేక్ రానాయనా అంటూ రెండు చేతులు చాచింది జానకమ్మ. పో నాయనమ్మ అట్టే నాపేరు గుర్తుపట్టేశావు. ఎలా నన్ను గుర్తుపట్టావు నానమ్మ అంటూ బుగ్గన ప్రేలుపట్టుకొంటూ చక్రాల్లాంటి కళ్ళు పెద్దవిగా చేస్తు అన్నాడు వివేక్.

అమ్మమ్మా ! నువ్వు పార్షాలిటి చూపిస్తువున్నావు. వివేకుకు మాత్రం చేతులు చాచావు మరిమాకు అన్నాడు ఆదిత్య.

అంతలో అంజలి అమ్మమ్మకు, బుగ్గన ముద్దు పెట్టేది తాతయ్య తర్వాత నువ్వేకదరా ! బాబు. అంతధైర్యం నీకేంటే ఎవ్వరికుందిరా. అంటూ నవ్వుతూ అంది అంజలి.

అదేంలేదురా వాడు పసి బిడ్డ కదరా అంది జానకమ్మ.

సేరేలే అమ్మమ్మ, వుత్తిగానే అన్నాను అన్నాడు ఆదిత్య.

అమాటలు విని మనస్సులో తన్న యజమాన్లు తలుచుకొని సన్నగా నవ్వింది జానకమ్మ.

అమ్మమ్మా ఆకలేస్తుంది, నిన్న మధ్యాహ్నం బయలుదేరాము, ట్రైన్‌లో టిఫన్ ఏమి బాగలేదు కడుపులో ఎలుకలు పారాడు తున్నాయి. వేగర వంటచెయ్యి అమ్మమ్మా అన్నాడు ఆదిత్య.

అయ్యో నామతి మండా, పాలు ప్రొయ్యిమీద పెట్టానా, పాలుపొంగి పోయాయో ఏమో అనుకొంటూ హడావిడిగా వంటయింటిలోనికి వెళ్ళి, వుండండ్రా రెండు నిమిషాల్లో హార్లిక్సు చేసి యిస్తాను త్రాగండి 10 ని॥లో వంట పూర్తి చేస్తాను భోంచేస్తురుగాని అంది జానకమ్మ.

ప్రొయ్యి మీదవున్న 20 సం॥లనాటి మరిగె (సాంబారు చేసే పాత్ర) దాంట్లో వుడుకుతున్న పులుసును కదపబోయింది అంజలి. అంతే జానకమ్మ ఒసే అంజలి ముట్టబాకే, యింకా ట్రైన్ నుండి వచ్చి కాళ్ళు చేతులు కూడ కడగలేదు. అంది జానకమ్మ.

అమ్మమ్మా! మాకు సెలవలు అయి పోయ్యేవరకు నువ్వు నీమడికి సెలవు పెట్టయ్ అన్నాడు ఆదిత్య.

పిల్లలు అందరు ఒక్కసారిగా ఔను ఔను ఒకే చెప్పాలి, ఒకే చెప్పాలి అంటూ కోరస్‌గా ఓకే రాగాన్నాలపించారు.

అనపకాయి సీజన్ కావడం వల్ల దండిగా గింజలు వేసి, బాగారుబ్బి పెట్టి పులుసుకు పోవు పెట్టడంతో సాంబారు వాసన హాలులోనికి ఆవరించింది. దాంతో సాంబారు రెడి, రెడి అంటూ ఒక్కసారిగా పిల్లలందరు వంటగదిలోనికి వచ్చేశారు.

పిల్లల్లొచ్చారని సంబరంలో జానకమ్మ అప్పడాలు, వడియాలు గోళించి అందరికి పెరిటిలోవున్న అరిటాకులను తెచ్చి, ఆకులేసి ఒక్కొక్కరికి అన్నముపులుసు ఆవునేతితో మెత్తగా కలిపి భోజనం పెట్టింది.

అందరూ లొట్టలేసుకొంటు భోజనం చేస్తున్నారు. కుండలోవున్న గట్టి ఆవుపెరుగును చూచి వివేక్ నానమ్మా । పెరుగెందుకు స్టీల్ పాత్రలో పెట్టక మడ్ పాట్లో పెట్టావూ అని, అంజలీ పెరుగు చాలా స్వీటుగా వుందికదా అన్నాడు.

వివేక్ అమ్మమ్మకు ఓపిక ఎక్కువరా అందుకే కుంపటిలో (ప్రొయ్యి) పాలు కుండలో పోసి మరగకాచి తోడుపెట్టింది. అందుకే అంత కమ్మగా వుందిరా అంది, అంజలి.

పల్లెటూరు కావడం వల్లను, వీధిలైట్లు తక్కువగావుండడంవల్ల రాత్రి 7 గం॥లకే అయ్యింది, పిల్లలందరూ బాగా పారాడడం వల్లను బాగా అలసిపోవడం వల్ల, బాగానిద్దరొచ్చి అమ్మమ్మ మంచం ఎక్కేశారు.

ప్రొద్దున నుండి పిల్లల జతలో వుండి ఆపని ఈపని చేసి ఆలసిపోయిన జానకమ్మకు 11 గం॥ సమయంలో రాజశేఖర్ అమెరికా నుండి ఫోను చేశాడు. అమ్మ వివేక్ బాగున్నాడ ? వాణికి జలుబు చేయలేదుకదా. జాగ్రత్త జలుబు చేస్తే వాణి కిట్టిలో మాత్రలున్నాయి 1 మాత్రవేసి పడుకో పెట్టు. ప్రొద్దున వరకు లేయ్యనే లేయ్యడు. ఇక్కడ నాన్నగారు బాగున్నారు. వివేక్ రెండు దినాలు మాత్రమే ఇండియాలో వుంటాడు. శ్రావణి మూర్నాడు చెన్నై నుండి వస్తుంది. వివేకను దాంతో పంపేయి. నువ్వు జాగ్రత్తగా వుండు అని చెప్పి ఫోను పెట్టేశాడు రాజశేఖర్.

బిడ్డలందరు ఒకరి మీద ఒకరు చేయి, కాలు వేసుకొని పడుకొన్నారు. జానకమ్మ అందరిని సరిగా పడుకొ బట్టి, వివేక్‌ను హృదయానికి హత్తుకొని పడుకొంది రాత్రి రెండుగంటలైంది. వివేక్‌లేచి నానమ్మా ఆకలేస్తుందే అంటూ జానకమ్మను లేపేశాడు.

వివేక్ నిద్రలో వుచ్చపోయండంవల్ల వాణి బట్టలన్ని తడిసిపోయాయి. జానకమ్మ చీరకూడా నానిపోయింది. ఇలరారా నాయన వివేక్ అని ఒకగ్లాసుపాలు గోరు వెచ్చ చేసి పాలుత్రాగించి, బట్టలు మార్చిపడుకో బెట్టింది. చూస్తూవుండగానే రెండు రోజులు గడచి పోయాయి పిల్లలకు ఇష్టమైన వన్నీ చేసి పిల్లలను సంతోష పరచింది జానకమ్మ.

వయస్సు మల్లడంవల్లనూ పిల్లల పనులు చేయడం వల్లనూ, రాత్రిపూట నిద్రలేకపోవడం వల్లనూ జానకమ్మకు, జ్వరం వచ్చేసింది. జ్వరం వచ్చిన విషయం పిల్లలకు చెప్పితే గాబరా పడతారని ఎవ్వరికి చెప్పలేదు జానకమ్మ. పిల్లాడైనా, వివేక్ పిట్టపిడుగులా కనిపెట్టేశాడు. వెంటనే తన కిట్టిలో వున్న ఆటాసామానులలోవున్న స్టెతస్కోప్ తెచ్చి స్టైల్‌గా బామ్మ గుండెలమీద పెట్టి ఒక చేతో స్టెతస్కోవును రెండవ చేత్తో చెయ్యి పట్టుకొని, పల్సు రేట్‌చూస్తూవున్నట్లు యక్ట్ చేస్తూ, మీకేం పర్వాలేదండి, ఈ మాత్రలు ప్రొద్దున, మధ్యాహ్నం, రాత్రి తీసుకోండి. అలసివున్నారు. విశ్రాంతి తీసుకొండి అంటూ సినిమాలో లాగా డైలాగ్స్ చెప్పేశాడు.

అంతే జానకమ్మకు ఒక వైపు ఆనంద బాష్పాలు మరొకవైపు కళ్ళ నీళ్ళు రావడంతో రా నాయన అంటూ వివేక్‌ను హృదయానికి హత్తుకొంటూ నుదుటిమీద ముద్దు పెట్టి కళ్ళ నీళ్ళు తుడుచుకొంది.

జానకమ్మ తనకొడుకు పెద్ద డాక్టరు అయివుండి, బార్యను సంతోష పెట్టడానికోసం కన్న తల్లిని, పుట్టిన పూరును విడచిపోయాడన్న విషయం ఆమెకు జీర్ణం కాలేదు. మర్నాడు శ్రావణి టాక్సి తీసుకొని వచ్చేసింది. వచ్చి రావడంతోనే బట్టలన్ని సర్దండిరా, ప్లైట్‌కు టైమైపోతుంది అన్నది.

శ్రావణి రామ్మా కొంచెము ఎంగిలి పడుదువుగానీ, ఎప్పడు తిన్నావో ఏమో అంది జానకమ్మ.

లేదత్తయ్య దారిలో ఆకలివేస్తుంటే హోటిలో భోంచేశాను అన్నది శ్రావణి.

అమ్మ। యింకారెండు రోజులుందామే పాపం నానమ్మకు జ్వరం వచ్చి వంట్లో బాగాలేదే అన్నాడు (దీనమైన ముఖంతో) వివేక్ ఆమాటలను పట్టిం చుకొనే స్థితిలో లేదు శ్రావణి.

ఒక గంట సమయంలో అంతా సర్దడం జరిగింది. అంతలో జానకమ్మ లేచి బిడ్డల కిష్టమని పెసరట్లు, అల్లంచెట్నీ చేసింది. శ్రావణీ చేతులుకడుక్కొని పిల్లల్ని తీసుకురామ్మా టిఫెన్ తిందురు గాని అంది జానకమ్మ.

నానమ్మా । నాకే ఫస్టు అని ఒక్క సారిగా గావుకేక పెట్టాడు వివేక్. అదేంకుదరదు నాకు ఫస్టు నాకు ఫస్టు అని యిద్దరు ఒకేసారి అన్నారు అంజలి, ఆదిత్యలు. ఒరే పిల్లలు ఈ బాధనేను పడలేను రా. కాటికిపోయేదాన్ని నన్ను సాధించకండిరా అంది జానకమ్మ.

అంతే ముగ్గురు పిల్లలు, ఒక్కసారిగా వచ్చి జానకమ్మ నోటిమీద చేతులు పెట్టి అలా అనకేబామ్మ మాకు దుఃఖం వస్తుంది అన్నారు. బడుద్దాయిలూ పూరకే అన్నానులేండిరా వేగరం రండి పెసరట్లు తిందురుగాని, లేటైతే అమ్మ అరుస్తుంది అన్నది జానకమ్మ. అమ్మమ్మా అల్లంచెట్ని చాలాబాగుంది ఇంతబాగా చేయడం అమ్మకు రాదుసుమా అన్నాడు ఆదిత్య.

పూరుకోరా బడుద్దాయి. మీ అమ్మకు అన్నీ వస్తాయిరా. ఆయితే మీ చదువులు మీ పస్లు చేసి అలసీపోయి ఏదో ఒకటి చేస్తుందిరా అంతే ఇంకేమీ లేదప్పా అంది జానకమ్మ. అమ్మమ్మా పెసరట్లు చాలా క్రిస్క్‌గావున్నాయి, ఎలా చేశావు బామ్మా అన్నది అంజలి. నీవు పెద్దదైతే అమ్మనీకు అన్నీ నేర్పుతుందిలే అంది జానకమ్మ.

వివేక్ అల్లం చెట్నిలో వ్రేలుపెట్ని నాలుకమీద పెడుతూ, లొట్టలేస్తూ

వివాహ భోజనంబు

వింతైన వంటకంబు

నానమ్మ ఇంటి వంటకంబు

అహహ్హా నాకెముందు

అంటూ డ్యాన్సు చేయడం మొదలెట్టాడు.

ఇలా పిల్లలు వున్న మూడు దినములు ఆనందముతో కుప్పిగంతులువేస్తూ జానకమ్మను ఉక్కిరి, బిక్కిరి చేస్తూ సంతోషం అనే సముద్రములో మునిగి తేలారు. టాక్సి వచ్చిందిరా, అందరూ రెడినా అంది శ్రావణి. శ్రావవణి నువ్వు రామ్మా పెసరట్టు తిని దేవునికి దణ్ణం పెట్టి బయలు దేరుదువుగాని తల్లి అంది జానకమ్మ. అలాగే అత్తయ్య అంది శ్రావణి.

ఇకటైం అయిపోయింది 3 దినాలు 3 నిమిషాల్లాగా గడచిపోయాయి. అందరూ వెళ్ళి పోతారన్న బాధ జానకమ్మకు, పల్లెవిడచి పోతున్నామన్న బాధ పిల్లలకు మనసులో చోటు చేసుకొంది. ఒక్క సారిగా పిల్లలందరు జానకమ్మకు నమస్కారం చేసి, ముఖానికి చేతులకూ హృదయానికి ముద్దుల వర్షం కురిపిస్తూ ''థ్యాంక్యూ అమ్మమ్మ''। అంటూ చేతులెత్తి టాటా చేస్తూ బయలుదేరారు. కొంతదూరం పెళ్ళారు. వివేక్ ఒక్క పరుగున జానకమ్మ దగ్గరికి వచ్చేశాడు. అమ్మమ్మా నువ్వు మాతో వచ్చేయ్యి నాహుండి డబ్బుతో నీకు టికెట్ నేను కొనిస్తాను అన్నాడు. వివేక్ రారా, లేటైతే ఫైట్ వెళ్ళి పోతుంది రా అని పిలిచింది శ్రావణి. నా నమ్మా। యిలారా నీకు చెవిలో ఒకమాట చెప్తాను అని ఎగిరి జానకమ్మ చంకనందుకున్నాడు వివేక్.

నేను పెద్దవా డైనాక పెద్దడాక్టరు చదివి నీదగ్గరే వుంటాను నానమ్మా అని చెప్పుతూ, నీపేరిన పెద్ద హాస్పెటిల్ పెడతాను ఎవ్వరికి చెప్పమాకే నా నమ్మ అంటూ చటుక్కున బుగ్గమీద ముద్దు వెడుతూ ''థ్యాంక్యూ అమ్మమ్మ''। సారి నానమ్మా అంటూ బుజ్జి పెట్టలా తుర్రుమన్నాడు.

అసలుకన్నా వడ్డీయే ముద్దని అందుకే అన్నారు పెద్దలు అనుకంది జానకమ్మ. రాత్రి అయ్యింది, జానకమ్మకు సుస్తిగావుండడంవల్లనూ అలసిపోవడం వల్లను హాల్లో ఈజీ చైర్‌లో నడుము వాల్చింది.

పిల్లలు అన్న మాటలు ''థ్యాంక్యూ అమ్మమ్మ''। అన్న పలుకులు తలనిండా రీసౌండ్ చేస్తూ సంక్రాంతి పండగ రోజులు జ్ఞాపకానికి వస్తూ 10 సం॥ల గతం గుర్తుకోస్తూ కలత నిద్రలో కళ్ళు ముసుకొంది. గతం సినీమా రిల్స్‌లాగా పాతజ్ఞాపకాలు కదులు తున్నాయి.

ఆ ఊరు రామాపురం కుగ్రామం అవడంతో రాఘవయ్య, శంకరయ్యగార్లు పేరు మోసిన పెద్ద మనుషులు. బావమరుదులు. వీరిమధ్య బంధుత్వం కన్న స్నేహబంధం ఎక్కువగావుంది రాఘవయ్యకు ఇద్దరు బిడ్డలు. ఒక మగబిడ్డ ఒక అడ బిడ్డ. శంరయ్యకు ముగ్గురు పిల్లలు. ఇద్దరు కొడుకులు, ఒక కూతురు.

మొదటి సంతానం యిద్దరికి మొగపిల్లలు కావడంవల్ల వారి సంతోషానికి గుర్తుగా రాఘవయ్య కొడుకు సంతోబాబు శంకరయ్య కొడుకు ఆనంద్‌బాబు గాను పేర్లు పెట్టుకొన్నారు. పిల్లవారు పెద్దవారయ్యారు మంచి బుద్ధివంతులు కూడా.

ఒక దినం రాఘవయ్య శంకరయ్యతో మాట్లాడుతు నేను నాకొడుకును డాక్టర్‌చేస్తాను. నువ్వునీకొడుకొను ఐ.ఎ.ఎస్. చెయ్యరా రెండు కుటుంబాల మధ్య బంధుత్వం చేసుకొంటే మన స్నేహబందం శాశ్వతంగా నిలచి పోతుందన్నారు రాఘవయ్య.

లే రాఘవ నువ్వు మాటలలో చిటికల గొపురం కట్టేస్తావురా అన్నాడు శంకరయ్య. అంతా భగవంతుని చేతిలోవుందిరా దేవుడు ఎలపెట్టింటే అలా జరుగుతుంది అన్నాడు. నా బిడ్డ జానకిని ఆనంద్‌కు చేసుకోరా, నేను కష్టపడి జానకిని చదివిస్తాను అన్నాడు రాఘవయ్య.

జానకి ముమ్మూర్తుల తండ్రి పోలిక. తెలివి తేటలలోను, ఆదర్శానికి, సమాజ సేవకు సమయస్పూర్తికి దాతృత్వానికి మారు పేరే రాఘవయ్యగారు.

ఆస్తి పాస్తులనుగాక తండ్రి ఆశయాలను, ఆకాంక్షలను సేవానిరతిని, ధైర్యాన్ని వారసత్వంగా తెచ్చుకోవడం వల్ల. తనచదివిన పాఠశాలలొను కొలేజిలోను మంచి పేరు తెచ్చుకొంది జానకి. అందుకే రాఘవయ్య ప్రాణానికి ప్రాణమైన తన బిడ్డ జానకి గురించి అందరి దగ్గర అన్ని రంగాలలొను నా బిడ్డ ఫస్టు అని గొప్పగా చెప్పుకొంటూ పొగుడుతు గర్వంగా ఫీలయ్యేవాడు.

రాఘవయ్య బార్య మీనాక్షమ్మ భర్తను మీరలాపొగడకండి దాన్ని హచ్చనిచ్చద్దండి అని మందలించేది. జానకి పోలికలు, మాటతీరు తండ్రిలావున్న సంప్రదాయము సంస్కారము కట్టుబొట్టు అన్ని అమ్మపోలికలే.

ఇటు యింటిపనులలోను, బయటిపనులలొను మంచిపేరు తెచ్చుకొన్న జానకికి అందరు పెళ్ళి సంబందాలు అడిగేవారే. రాఘవయ్య, శంకరయ్య బిడ్డలు డాక్టరు కలెక్టరు కావడం జరిగింది. హఠాత్తుగా

శంకరయ్య యాక్సిడెంటలుగా మరణించారు. పాపం పార్వతమ్మ అమాయకురాలు. బిడ్డల్లేవ్వరికి పెళ్ళిళ్ళు కాలేదు. దిక్కుతొచని పరిస్థితి. కష్టకాలం అన్నతదమ్ముల సాయంతో కొంతకోలుకుంది.

ఆనంద్ చిన్నవాడు, డబ్బులేదు. చెల్లెలు, తమ్ముడు ఇంకా చదువుతున్నారు. ఆడబిడ్డకు పెళ్ళి చేయాలి. ఒకదినం రాఘవయ్య శంకరయ్య యింటికి అయనకుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళాడు అప్పుడు పార్వతమ్మ జానకిని తనకోడలిగా చేసుకొంటానంది. రాఘవయ్య దానికేం అమ్మ మీరనుకున్నట్లు చేస్తాము అన్నాడు. పార్వతమ్మ ఆమ ఆమాటలకు సంబర పడిపాయింది.

అయితే శంకరయ్య నోటిమాట నిజమైంది. సంబంధాలు కుదరలేదు. వేరేవేరేపెళ్ళిళ్ళు జరిగిపాయాయి. బిడ్డలందరు సెటిల్ అయ్యారు. జానకిపెళ్ళి జరిగి 25 వంత్సరాలైంది. పెళ్ళీడుకొచ్చిన బిడ్డవుంది. ఏదో ఒక పోగ్రాంలొ అనుకొకుండా శంకరయ్య చిన్నకొడుకు జానకమ్మ బిడ్డను చూడడం జరిగింది తమ్ముడు అన్న ఆనంద్‌బాబుకు జానకమ్మ బిడ్డ బాగుందని కబురెట్టాడు. జానకికిగాని, ఆనంద్‌బాబుకుగాని ఈ మధ్యలో ఎప్పడు ఏ విధమైన మాటకథలుండేవికావు అయితే ఒకరి గురించి ఒకరికి బాగతెలుసును. తన కొడుకు అనిరుథ్‌బాబుకు జానకి బిడ్డను చేసుకొందా మనుకొన్నాడు. హిస్టరి రిపిట్ అయ్యింది మళ్ళీ రెండొసారి రాఘవయ్య శంకరయ్యల కుటుంబాల మధ్య సంబంధాలు అచ్చిరాలేదు.

అయితే ఈ సంఘటనవల్ల జానకి రామూర్తిగారి కుటుంబానికి రజని, ఆనంద్‌గార్ల కుటుంబానికి సంబంధాలు కుదరకపాయినా అనుబంధం పెరిగింది అన్నా తమ్ములిద్దరూ వారి బిడ్డల పెళ్ళిళ్ళకు జానకిని అహ్వానించడం జరిగింది. సంతోషంగా జానకి మేనత్తను సంతోషపరడానికి ఆయింటి అమ్మగా తనధర్మాని నిర్వర్థించి ఆ కుటుంబాన్ని సంతోష పరుస్తూ తను సంతృప్తి పడింది.

జానకి సమాజ సేవాకార్యక్రములలో మంచి అవార్డులు తెచ్చుకొని అందరి మన్ననలను పొందింది ఇది తెలుసుకొన్న ఆనంద్‌బాబు జానకి పైన వున్న అభిమానంవల్ల ఆమెను అభినందించాలని ఎన్నొ సార్లనుకొన్నాడు. అయితే ఆనంద్‌కు జానకికి చిన్నప్పడు సంబంధం అనుకొవడం వల్ల ఎవరన్నా యేమన్న అనుకొంటారామొనని బెఱకుతో అభినందనించడానికి కాలేదు.

ఆ విషయం గమనించిన జానకి ఆనంద్‌బాబుగారి మనసులోవున్న బెఱకుతనాన్ని పోగొట్టాలనుకొంది. అంతలో సంక్రాంతి పండుగ రావడంతో గ్రీటింగ్ కార్డులొ ''సమాజ సేవా ప్రియులు అన్న టైటిల్ వేసి ముష్వరి పేర్లను రాసి ''ఇప్పడు మనము మంచి స్నేహితులం'' అని వ్రాసిపంపింది. అంతే ఆనంద్ బాబుగారి మనసులొవున్న ప్రశ్నలు, బెఱుకుతనం ఎగిరిపాయాయి. గ్రీటింగ్ కార్డును ఆనంద్‌బాబు జానకికి పంపుతు ''థ్యాంక్యూ అమ్మా''। అని వ్రాసాడు అది చూచిన జానకి ఆనందంతో పొంగి పాయింది ఆయిన సంస్కారానికి, మనస్సులొనే నమస్కారంచేసుకొంది. మొలుకువ వచ్చిన జానకికి కొద్దిగా చెస్టుపైన్ వచ్చింది. నేనెప్పడు అందరికి అమ్మలానే వుంటాను ఆనంద్‌బాబు అని మనస్సులో అనుకొంది జానకమ్మ.

జానకమ్మకు ఊపిరి ఆడకపోవడం మొదలైంది. 20 సం॥ నుండి పెంచుకొన్న రామును పిలచింది. అమ్మా అమ్మా అంటూ రాము మంచి నీళ్ళు త్రాగించాడు. రాము ఇలా రా బాబు కూర్చో అని చెప్పి తన నడుంలో దోపుకున్న చిన్న గంటుతీసి రాము చేతిలో పెట్టింది. బాబు ఈ నగలు నావి. నీకోసం తీసించాను. నేను ఎక్కువటైం వుండను, తీసుకో నాయినా అని చేతిలో పెట్టింది. పెద్దయ్యగారిని బాగా చూచుకో నాయిన పిల్లలకు టెలిగ్రాం ఇవ్వు అని చెప్పింది.

బాబు రాము నేను చనిపోతే పిల్లలు టైముకు రాలేకపోతే నువ్వు సాయంత్రంలోగ దహన సంస్కారం చేసెయ్యి. నాయన కన్న బిడ్డలకన్న కట్టుకొన్న భర్తకన్న నన్ను కంటికి రెప్పలా కాపాడావు. నీకంటే నాకెవ్వరూ ఎక్కువ కాదురా అంటూ రాము చేతిని తన చేతిలోనికి తీసుకొంది రాము చూస్తూవుండగానే జానకమ్మ కన్ను ముసింది.

వాతావర్ణం అనుకూలంగా లేనందున ఫ్లైట్స్‌రాకపోకలకు అంతరాయం కలగడం వల్ల రాజశేఖర్ వివేక్‌లు జానకమ్మను కొనచూపు చూడడానికి రాలేక పోయారు. నానమ్మ చనిపాయిన వార్త విన్న వివేక్ చిన్న మెదడులొ సంచలం ప్రారంభమైనది. వివేక్ నిద్రలోవున్న మెలుకువగావున్న నానమ్మ పెట్టిన గోరుముద్దలు, ఆప్యాయతలు మరచిపోలేక పోతున్నాడు. 10 ని॥లకొకసారి నానమ్మ అంటూ కలవరింతలు పెడుతున్నాడు జ్వరము ఎక్కువయి ఫిట్స్ వచ్చినంత పని అయింది.

డాక్టరుకు పోను చేసి పిలిపించారు. డాక్టరు బాబు మెదడుబాగా దెబ్బతినింది. ఇది డాక్టర్లవల్ల నయంకాదు. వాడి అమ్మమ్మను వాణికి చూపించండి. అని చెప్పి డాక్టరు వెళ్ళిపోయారు. వాతావరణం అనుకూలించడంవల్ల ఫ్లైట్ టికెట్స్‌ను బుక్‌చేసి అందరు ఇండియాకు వచ్చేశారు. వివేక్ ఇంటికి వచ్చి రావడంతొనే జ్వరం తగ్గి నానమ్మా! నానమ్మా! అంటూ యిల్లంతా తిరిగాడు. చివరకు హాల్లో గోడకున్న జానకమ్మ పెద్ద పోటొను చూచి రాము, రామూ నానమ్మ ఎందుకు ? ఫోటోలోనికి వెళ్ళిపోయింది అని వివేక్ అడిగాడు. అందుకు రాము అమ్మగారు దేవుడిదగ్గరికెళ్ళారు బాబు అన్న మాటవినగానే వివేక్ రాము నన్ను దేవుడి దగ్గరికి తీసికెళతావ అన్నాడు. అందుకు రాము బాబు వివేక్ అలా అనకూడదు నానా అమ్మమ్మ నీకు ఇవ్వమని డైరి యిచ్చింది బాబు ఇదిగొ తీస్కొమ్మా అంటూ డైరిని వివేక్ చేతిలొ పెట్టాడు.

రాజశేఖర్ తల్లి చనిపోయినా శవాన్ని కూడా చూడదానికి రాలేదందుకు ఎవ్వరితొ మాట్లాడాలన్న సిగ్గుతొ చచ్చిపొతున్నాడు. తల్లి పోటోముందుకేళ్ళిసారి అమ్మ అంటూ వాపోయాడు. రాజశేఖర్ తన తప్పును తెలుసుకొని యిటువైపు తిరగడం జరిగింది. అంతే ఆశ్చర్యంతో వివేక్ తదేకంగా చూస్తున్న డైరిని చూచాడు.

అందులో మొదటి పేజిలో ''కలిసుందాంరా'' అన్న పెద్ద పెద్ద అక్షరాలతో రాఘవయ్య శంకరయ్య రెండు కుటుంబాలు కలసి సంతోష్ అనందుల పుట్టిన పండుగ ఒకేసారి జరిపిన సందర్భంలో తీసిన ఫోటో అది. సంతోష్ లక్ష్మి జానకి ఆనందులను జతజతలో నిలిపి, రాఘవయ్య శంకరయ్యలు ఒకరి బుజాన ఒకరు

చెయ్యి వేసికొని, మీనాక్షమ్మ పార్వతమ్మ ఒకరి కొకరు చెయ్యిచెయ్యి పట్టుకొన్న అందమైన ఫోటో అది. ఆఫోటొను చూచేవారికి ఫోటోలొని అందరి ముఖాల్లో గర్వపురేఖలు కొట్టవచ్చి నట్లు కన బడుతున్నాయి.

అంతే రాజశేఖర్ మనసులో ''సంచలనం'' రేకెత్తింది. జానకమ్మ 13వ దిన నాటికి జానకమ్మకు పుట్టింటివారు యిచ్చిన పెద్ద యిల్లును హాస్పిటల్‌గా మార్చేశారు. వైకుంఠ సమారాధనకు జానకమ్మ అంతులేని సేవలను సమాజానికి చెయ్యడంవల్ల ఎలాంటి ఆహ్వానంలేకనే యిసకవేస్తే రాలనంత జనం వచ్చేశారు. ఆదినం అపూరంత పండగే.

జానకమ్మ చన్పిపోయిన దినం వూరిలో ఒక్క యింటిలోను ప్రొయ్యి మలగలేదు. 13వ దినం అందరినోళ్ళలోను అమ్మ చల్లని తల్లి'' మహాతల్లి ఎంత అందికి, మాంగల్యాలు యిచ్చిందొ ఎంతమంది పేదరైతుల బిడ్డలకు ఉద్యోగవకాశాలు కల్పించిందో ఎంతమందికి అన్నదానం చేసిందో అంటూ అందరూ మాట్లాడుకొంటున్నారు.

అందరికి నమస్కారం అన్న పసిబిడ్డ వివేక్ చిలుక పలుకులు గట్టిగా వినబడ్డాయి. పిల్లలు వివేక్ ఆదిత్య, అంజలిలు అందమైన డాక్టర్ల డ్రస్సులతో ఒక్కసారిగా స్క్రీన్ తీయడం జరిగింది.

పెద్దకుంకుమతో, తలనిండ పువ్వలతో హుందాగా బుజంనిండుగా కప్పుకొని అందరికి రెండు చేతులతో నమస్కరిస్తున్న అందమైన ఫోటొ, ఆ ఫోటొలొ భారతీయ సంస్కృతి సంస్కారం పుట్టి పడుతుంది.

నాన్నా। నన్నెత్తుకో అంటూ ఒక్క గావుకేక పెట్టాడు వివేక్. రాజశేఖర్ వివేక్‌ను ఎత్తుకొని జానకమ్మ ఫోటొ దగ్గర నించున్నాడు. వివేక్ జానకమ్మ ఫోటోకు బుగ్గన ముద్దు పెట్టేశాడు.

అంజలి, ఆదిత్య, వివేక్‌లు ఒక్కసారిగా ''థ్యాంక్యూ అమ్మమ్మ'' అంటూ కోరస్‌రాగాన్ని ఆలపించారు.

రాజశేఖర్‌కళ్ళ నీళ్ళు తుడుచు కొంటూ సారి అమ్మా అన్నాడు. ఒక్కసారిగా యావత్ జనం ఈ దృ శ్యాన్ని తిలకిస్తు కరతాళ ధ్వనులు చేస్తూరెండు చేతులతో జానకమ్మ ఫోటోకు నమస్కరించారు. వివేక్ మైక్ వద్దకు వచ్చి ''జానకమ్మగారి హాస్పిటలలో అందరికి ఉచిత వైద్యం జరుగుతుందని చెప్పాడు.

జనంలో జనసంపలనం రేకెత్తింది. అందరి మనస్సులలోను మనము కూడా ఏదైనా మంచి పనులు చేయాలి అన్నభావన మోసులెత్తింది.

జనంమంత ''థ్యాంక్యూ జానకమ్మ''। అంటూ అందరూ తను తమ యిళ్ళకు చేరుకొన్నారు.

గమనిక : ఎంతోమంది యువతి యువకులు డబ్బు వ్యామోహంతోమా, విదేశాల వ్యామోహంలోపడి అమ్మను, ఇండియాను మరచి పోతున్నారు.

ముదుసలు లైనప్పడు, తల్లి తండ్రులకు సేవచేయడానికి బదులు, తల్లి, తండ్రులను విడదీసి, ఆరు నెలల వంతున అమెరికాలో వుంచుకొని మనుష్యులుగా కాక, పని మనుష్యులుగాను చలనములేని వస్తువులుగా చూస్తూ అమానుషంగా ప్రవర్తిస్తున్నారు.

వివేక్‌లాంటి ఎంతోమంది పసి బిడ్డలు అవ్వ, తాతల అనురాగాలకు, ముద్దూ మురిపాలకు నోచుకోలేని దుస్థితిలోవున్నారు. దయచేసి యిలాంటి అమానుషత్వాన్ని ఆపండి, మానవత్వంతో ముదుసలులైన ''వారి మనసులను జంపక ''మనుష్యత్వాన్ని'' బ్రతికించండి.

''మని మీద మోజును తగ్గించి మదర్ మీద, మదర్ ఇండియా మీద మమకారాన్ని పెంచుకోండి. అని నేను యువతరానికి ఒక అమ్మగాను శ్రేయోభిలాషిగాను అర్థిస్తూ, మరియు పరిస్థితులను అర్థం చేసుకొని ప్రవర్తించమని హెచ్చరిస్తున్నాను.

తల్లి, దండ్రుల ఆలనా, పాలనా వారి బిడ్డలే చూచుకొంటే వృద్ధాశ్రమ ములకు దరకాస్తులు పెట్టవలసిన అవసరం వుండదు.

''నేటి తల్లి, తండ్రులే రేపటి అవ్వాతాతలన్న మాటను మరవకండి.



జైహింద్

సమాప్తం

## 2

# అమరప్రేమ

ప్రేమ వేరు ఇష్టంవేరు, అభిమానం వేరు, ఆరాధన వేరు. మనుష్యుని జీవితంలోవున్న బంధ అనుభందములలో అన్నిటికన్న ప్రేమబంధము చాలా గొప్పది. అది తల్లి ప్రేమకావచ్చును. ఇల్లాలి ప్రేమకావచ్చును లేదా ప్రేమికుల ప్రేమకావచ్చును. అయితే తల్లి ప్రేమ కుటుంబంలో అందరికి సంబంధించినది.

మనుష్యుని జీవితంలోవున్న వయస్సులో, తల్లి తండ్రులు అన్నాతమ్ముడ్లు, అక్కా చెల్లెల్లు మిగితవారిని చేర్చి ప్రేమ గురించి మనము ఆలోచించి నట్లైతే అందరికంటే చాలా సంవత్సరంలు కష్టసుఖాలలో, కలిమిలేములలో భాగస్వామినిగా నిస్వార్థంతో తన్న సేవల నందించేది ఒక్క భార్యమాత్రమే. అది (మంచిమనస్సున్న భార్య అయితే మాత్ర) ఆ ఇల్లాలే మళ్ళీ తల్లి స్థానాన్ని పొంద గలగతుంది. అందుకే మనుష్యురు మనసులొగాని, కలలొగాని నవ్వులాటకుగాని తల్లిగొప్పదా ? పెళ్ళాంగొప్పద అన్న ప్రశ్న ఎవ్వరికి ఎప్పట్టికి రాకూడదు. ఈ మనస్థత్వము ఎవరిలొ వుంటుందొ వారు ఎప్పటికి నిత్య సంతోషులుగవుండడం అనేది నగ్నన సత్యం.

వయస్సులొవున్న ప్రేమికుల మధ్య వున్న ప్రేమకు దుడుకుతనము హెచ్చుగా వుంటుంది అయితే భార్యభర్తల మధ్య వుండే ప్రేమ ? నిండు కుండల నిగుడముగా వుంటుంది. అంతే కాక ప్రేమికులు ప్రేమించడాన్ని 10 మంది చూడాలను కుంటారు. అయితే భార్యభర్తల ప్రేమ ఎవరు చూచిన చూడకపొయిన ఒకే సమానముగా వుంటుంది. భార్యభర్తల ప్రేమ 60 శాతం నటన వుండదు. అయితే ప్రేమించిన ప్రేమికుల మధ్య వున్న ప్రేమ 60 శాతం నటన అనేది పచ్చి నిజం. జన్మ జన్మలకు తాను ప్రేమించిన ప్రేయసియే నాకు కావాలి అని ఆసిస్తున్న అత్యుత్తమైన వ్యక్తిత్వమున్న సర్వసామాన్య కుటుంబంలో జన్మించిన శివయ్య ''ప్రేమ కథయే ఇది''. ఇది అమరప్రేమ.



ప్రమవేరు, యస్టంపేరు, అభినంవేరు, ఆరాధన వేరు.

బార్యభర్తల మధ్యవుండేదే ప్రేమ బందము. అన్నా చెల్లెళ్ళ మధ్య వుండేది యిష్టము. సమాజినికి మంచిచేసి, మనుషుల మనసులలో నిలచిపోయేది అభిమానము. ఒక, వున్నతమైన వ్యక్తిత్వంవున్న వ్యక్తి వైన కలిగే సద్భావనే ఆరాధన.

ఎంతో మంది ఈ పదాలకు అర్థాలు తెలియక, ఏవేవో వూహించు కొని, జీవితంలో అన్ని వున్నా అసంతృప్తిగా బ్రతికేవారు ఎందరో మహాను భావులున్నారు. వారిలో ''అమరప్రేమికుడు శివయ్య ఒకడు.

శివయ్య అమాయకుడు. ఒక మంచి మనిషి అయితే మనసులోని భావాలను ధైర్యంగా చెప్పుకోలేని పిరికివాడు, చదువరి.

శివయ్య కాలేజి చదివేరోజుల్లో, శాలిని అనే మంచిస్నేహితురాలుండేది. శివయ్యకు ఎక్కువ స్నేహితులుండేవారు కారు. ఎందుకంటే అందరితో కలిసి తిరిగే అలవాటు తక్కువ కారణం మహామాటం జాస్తి.

శాలిని చాలా చలాకి పిల్ల. కాలేజిలో అటు లెక్చర్స్‌తోను, యిటుస్టుడెండ్స్‌తోను కలువుగోలుగా వుండేది. అందరూ స్నేహితులే. శాలిని అంటే తెలియనివారేలేరు. శాలిని అంటే అందరికియిష్టమే శాలినిని చిట్టి చెల్లెలు అనిపిలిచేవారు.

శాలిని, మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన బిడ్డ కావడం వల్ల కష్ట సుఖాలు బాగాతెలుసు. ఎవరైనా సహాయం అడిగితే, ముందు వెనుత ఆలో చించకనే సహాయంచేసే మనః ప్రవృతి, ఎదుటి మనిషి – మనస్సును నొప్పించేదికాదు. ఎవరైనా తప్పుచేస్తే అప్పటికప్పుడే ఎత్తిచూపి చెడా, మడా వాదించేది తను తప్పు వెంటనే చెప్పేది. తను తప్పు చేయకున్నా, ఎవరైనా తప్పుచేశావని వాదిస్తె. అలాచెప్పినవారు తుదకు లెక్చరర్స్ అయినా సరే క్షమాపణ చెప్పాల్సిందే. చెప్పె వరకు విడచి పెట్టే పిల్లకాదు.

విభిన్న మనస్థత్వములున్న శివయ్య, శాలినిలు కాలేజిలు స్నేహితులయ్యారు. శివయ్యతో స్నేహం చేసిన రెండో దినమే శాలిని శివయ్యవేరును శివుగా మార్చేసింది.

ప్రిపరేటరి ఎక్జాంస్ దగ్గరపడుతున్నాయి. శివు బుద్ధివంతుడు కావడంవల్ల, నోడ్సులన్ని ముత్యాల్లాంటి అక్షరాలతో వ్రాసేవాడు. చదివేదే వాణి లోకం అయితే శాలిని లెక్చరర్స్ చెప్పే తప్పుడు బాగా శ్రద్ధగా వినేది. నోడ్సులు మాత్రం రాసేది కాదు. కాద్దిదినాలు గడిచాయి. పరీక్షలు రానే వచ్చాయి. అప్పుడు శాలిని శివూవద్ధ నోడ్సులు తీసుకొని చదువు కొనేది.

కాలేజికి 5 మైళ్ళ దూరంలో శివువున్నవూరు. శాలిని, తనతమ్ము నితో సహా కాలేజికి దగ్గరగా వున్న రూమ్‌లో వుండేది. అందుకు కారణం శాలినివూరు చిన్న పల్లెకావడం, కాలేజీలు లేకపోడం.

శివుకు, ఎకనామిక్సు బాగా వచ్చు. శాలినికి తెలుగు బాగా వచ్చు. అందువల్ల ఒకరికి రానిది ఒకరు చెప్పు కోవడం కోసం కంబైండ్ స్టడీసే మొదలెట్టారు. శాలిని ఎక్కడికి పోయినా ఎలాంటి బేదభావములేక శివునూ జతలో పిలుచుకొని పోయేది. దానివల్ల శివూలో మార్పురావడం మొదలైంది.

శాలినికి శివూమీద ఎలాంటి ఫీలింగులేదు. శాలిని మనసులో శివయ్య మంచివాడు కాబట్టి, శివునూ ఒక గొప్పవ్యక్తిగా మాడాలనుకొంది. అందుకు శాలిని శివుతో ఒక స్నేహితుడిగా వుండి. ఒక అబ్బాయి ఏ విధంగావుండాలో అలా తయారు చేసింది. అయితే అమాయకుడైన శివుకు శాలినిమీద అనుకంపన మొదలైంది. శాలిని 1 గంట శివు కాలేజిలో కనబడక పోతే దిక్కుతో చని పిచ్చావాడైయ్యేస్థికి వచ్చాశాడు. ఏదో తెలియని బంధం శివుకు శాలిని మీద ఏర్పడింది. అది మాటలతో చెప్పేదికాదు. మనసుకు సంభందించినది.

పరీక్షలు యింక నాల్గు దినాలు మాత్రమేవున్నాయి. ఇదియిలా వుండగా శిలినీకి టైఫైయిడ్ జ్వరం వచ్చేసింది. మంచంలో పడుకొంది. లేవ లేని పరిస్థితి. నోడ్సు తీసుకొని పోవడానికి వచ్చిన శివూ, శాలినిని చూడ గానే బయంతో ముఖమంతా చెమటలు పట్టాయి ఎందుకంటే కాలిని అలా పడుకొంది శివూ ఎప్పుడు చూడలేదు.

అమాంతం శాలిని చెయ్యిపట్టుకొని, లేమ్మాపస్తు డాక్టరు దగ్గరికి వెళదా మన్నాడు. అందుకు శాలిని చెయ్యి తీసేసుకొని, నాతమ్ముడు డాక్టరు దగ్గరి తీసుకెళ్ళుతాడు అంది. అంతలో శాలిని తమ్ముడు చందూ ఆ టోరిక్షా తేవడంతో అందరూ హాస్పెటల్‌కు పోయారు. డాక్టరు డ్రిప్పుపెట్టి ఇంజక్షన్ వేసి రెపటికల్లా సుస్తు తగ్గుతుంది అన్నారు. అయితే సివయ్య శాలిని వద్దనే కూర్చున్నాడు. అన్నము తిసలేదు. శాలిని, ఏంపర్వా లేదు శివయ్యా నువ్వు యింటికి పోప్పా అసిఎంత చెప్పినా సాయంకాలంవరకు పోలేదు.

శాలినికి సుస్తుతగ్గింది, అయితే శాలినికి శివు ప్రవర్తనమీద కొంచం భయం కలిగింది. శాలిని, నేనెప్పుడు శివూ విషయంలో ఏమి తప్పుగా ప్రవర్తంచ లేదుగదా అనుకొంది.

పరీక్షలు అయిపోయాయి. ఎవరిపూర్లకు వారు వెళ్ళిపోయారు. డిగ్రీ అయిపోవడంవల్ల శాలినికి పెళ్ళి చేశారు. పెళ్ళికి శివును శాలిని పిలిచింది. శివు, పెళ్ళికి ఎందుకురాలేదో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు శాలినికి. శివు వున్నాలకున్న స్థానంలో వేరొకరిని తలుచుకొనేసరికి భాదతో శివు వెళ్ళికి రాలేకపోయాడు. శివు ఎం.ఎ. చదివి లెక్చరర్ అయ్యాడు. పెళ్ళి చేసుకొన్నాడు.

దాదపు 25 సం॥ గడిచింది. శాలిని శివు పిల్లలు పెద్దవారై వుద్యోగాల్లోవున్నారు. అనుకోకుండా ఒకపెళ్ళిలో కాలేజి స్నేహితులందరూ శాలిని కలిశారు. సరదాగా మాట్లాడు కొన్నారు. మాటల్లో శాలినీ శివూకొడకు ఈ పూర్లోనే ఇంజినియర్‌గా కంపనీలో పనిచేస్తున్నాడు అన్నారు.

శాలినీకి రెండు దినములయ్యాక రాయచూర్ నుండి ఒక పోన్‌కాలు వచ్చింది. శబ్దం వినబడిన తక్షణం ఏంశివూ బాగున్నావా ? అని అడిగింది శాలిని. దాంతో ఇన్ని సం॥రాలైనా నీలో జోరు తగ్గనేలేదు, వాయస్‌లో చేంజ్‌లేదు. అన్నాడు శివయ్య. అందుకు శాలిని నీబార్యకు పోనివ్వు అంది. శాలినీ నేను ఇంటిబయటికి వచ్చి మాట్లుడు తున్నాను అన్నాడు.

అంతే శాలిని, శివు నీకు సిగ్గుగాలేదా. నీ బార్యకు తెలియకుండా నాతో మాట్లాడవద్దు. అలా కాకుంటే పోనుపెట్టేయి అంది. శాలినీ, ప్లీస్ నన్న 5 ని॥షాలు ఫ్రీగ్గా మాట్లాడన్నీ అన్నాడు. శివు ఒక మాట 2 ని॥లలో చెప్పు అంది. నాకొడుకు మీవూర్లోనేవున్నాడు. వాణ్ణి మీయింటికి పంపిస్తాను కొంచం ధైర్యం చెప్పు అన్నాడు. అంతే ఆ మాట విని శాలినికి షాక్ తగలినంత పని అయ్యింది. పాతజ్ఞాపకాలు గుర్తుకొచ్చి నవ్వుకొంది.

ఒకవారం గడిచింది. శాలిని కొడుకు ఈశ్వర్ ఆదివారంనాడు శాలిని యింటికి వచ్చాడు. హాలిడే కావడం వల్ల శాలిని కూతురు కూడా యింట్లోనేవున్నది. శాలిని ఈశ్వర్‌ను కూతిరికి పరిచయంచేస్తు,

యిద్దరికి తన కాలేజీ రోజులలో జరిగిన ప్రతిసంఘటన చెప్పింది. అందుకు ఈశ్వర్ అవునాంటి మీరు చెప్పింది నిజం. నాన్న అన్ని మనసులో దాచుకొంటాడు. మొహమాటం జాస్తి, అసం తృప్తిగా వుంటారు. సాయంకాలం వరకు ఈశ్వర్ అక్కడేవుండి రూముకు వెళ్ళిపోయాడు.

ఈశ్వర్ శివయ్యకు పోన్‌చేసి నాన్నా ఆంటి చాలా బాగున్నారు. చాలా మంచిది. అని జరిగిందంతా చెప్పాడు. రెండు దినాలు గడిచాక మళ్ళి రాయచూరు నుండి పోను వచ్చింది. శాలిని బిజిగావుండడంవల్ల కూతురుని ఫోను లిఫ్ట్ చేయమంది. పోనులో నేను శివయ్య మాట్లాడుతున్నాను అన్న మాటలను గమనించిన శ్వేత, అంకుల్ బాగున్నారా అని పలికరించి అమ్మకు పోనిచ్చింది.

శాలిని, శివూ మళ్ళి మొదలైట్టావా, ఏంచెప్పు అని అడుగగా ''చివరిసారిగాఒకేఒక మాట అడుగుతాను చెప్పతావా అన్నాడు. మంచి విషయం అయితే చెప్పతాను. లేకుంటే అక్కడికివచ్చి చెంపదెబ్బకొడుతాను అంది శాలిని. అది తెలుసులే అంటు ''నువ్వు ఈ జన్మలో ప్రేమించవు అని తెలుసు. పెళ్ళి చేసుకొనే అవకాశం లేదు. ''వచ్చే జన్మలో నైనా నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకుంటానా'' అని అడిగాడు.

శాలిని నువ్వు ప్పుకొంటే నీకోసం నేను మళ్ళీ మరోజన్మలో శివుగానే వుడతాను అన్నాడు. ఒర నిమిశం అని ఫోను కట్‌చేసి శాలిని తన కూతురితో శివు చెప్పిన మాటలను చెప్పింది. అందుకు శ్వేత పాపం అమ్మ వచ్చే జన్మలో కదా అడుగుతుండేది. ఓకె చెప్పమ్మా అంది.

శాలిని అప్పుడు బిడ్డతో పాపా అమాయకుడైన స్నేహితునికి అపద్దం చెప్పరాదు. నేను చెప్పె ''ఒక ఓకే అన్న మా'టతో శివయ్య కలలు కంటూ, కలలో నన్నే నింపుకొని, తన కుటుంబ ధర్మాన్నీ మరచిపోతాడు. దాంతో శివుబార్యకు అన్యాయం జరిగిన పోతుంది. శివయ్య ప్రేమ ''అమరప్రేమ'' అని నాకు తెలుసు అంది శాలిని.

శాలిని, సారి శివూ నీతిని తప్పలేను. నామీద నీకున్న అమర ప్రేమ కుత్యాంగ్స్ ని మనస్సులో అనుకుంటొ ఫోన్‌చేసింది. ఫోను శబ్దం వినబడిగానే తక్షణం శివయ్యలో సంచలనం మొదలైంది. తక్షణం శివయ్య చెవ్వులు నిక్కబడుకున్నాయి. ఏంవింటానో అనుకొంటూ గొంతు ఆరిపోతూవుంటే ఒకగ్లాసు నీళ్ళు త్రాగి పోను చేతికి తీసుకొన్నాడు.

శాలిని, నేనుమాట్లాడేది, వినబడుతూ వుందా అని గట్టిగా అడిగింది. శివూకు నోటిలో మాట పెగలలేదు. నాకు జన్మే వద్దు. నాకు జన్మంటుంటే నేను మళ్ళి నీకు మంచి స్నేహితురాలిగానే వుడతాను అంది.

శాలిని ప్లీస్, యింకొక్కసారి ఆలోచించు నాకోసం ప్లీస్, ప్లీస్, ప్లీస్ అన్నాడు అమరప్రేమికుడు శివు (శివయ్య).

గమనిక : సమాజంలో ఎంతోమంది నీతిని, ధర్మాన్ని మరచి మనసాగరితో, మనవొగరితో తనువొగరితో వుండి మసలుతున్నారు. దీనికి కారణం, తల్లితండ్రుల మధ్య బిడ్డల మధ్య ప్రేమికుల మధ్య, స్నేహితుల మధ్య సరియైన అవగాహన లేక పోవడమే.

దయచేసి తల్లి తండ్రులు, బిడ్డలు, స్నేహితులు ఎవరైనా సరే మనసులో వున్న భావాలను ధైర్యంగా వ్యక్తిపరచండి. సమస్యలను అర్థం చేసుకొని ఒకరితో ఒకరు చెప్పుకొని సంతోషానైనా సరే, దుఃఖానైనా సరే, పాలువంచుకుంటే అప్పుడు సమస్య అనేదే వుద్భవించదు అనేది నగ్నసత్యము

జైహింద్.





# స్వంత ఇల్లు ఏది?

రాముడు, భీముడు బాల్యస్నేహితులు. రాముడు నిధానమే ప్రధానము అనే మనస్థత్వం కలవాడు. మరి, భీముడు ఆలస్యం-అమృతం విషం'' అనే దుడుకు స్వభావమున్నవాడు.

ఇద్దరు పెరిగి పెద్దవారయ్యారు. పెళ్ళిళ్ళు కూడా చేసు కొన్నారు. రామునికి ఒక్కతే కూతురు. భీమునికి యిద్దరు కొడుకులు. యిద్దరు ఇంజినీరింగ్ చదివి ఇప్పుడిప్పుడే వుద్యోగాల్లో చేరారు. రామునిబిడ్డ సుమ డిగ్రీపూర్తి అవటంతో దురాశలేని రాముడు ఒక స్కూల్ మాస్టరుగారికిచ్చి పెళ్ళి చేశాడు. రాముడు తన అల్లుడు గుణవంతుడు గావుంటే చాలనుకొన్నాడు.

అయితే తనకోడండ్లు బాగా చదివి వుద్యోగం చేస్తున్నవారు, ధన వంతులుగావున్నవారు కావాలను కొన్నాడు భీముడు. తను అనుకొన్నట్లే పెండ్లిండ్లు చేశాడు. 10 సం॥ గడిచింది. భీముని మొదటి కొడుకైన ప్రకాష్‌కు 8 సం॥లకొడుకు రెండవ కొడుకైన ప్రదీప్‌కు 6 సం॥ కొడుకులున్నారు.

భీమని కొడుకులకు వారి తల్లిపోలికలు వచ్చాయి. అయితే వారి కొడుకులకు మాత్రం తాతగారి పోలిక (భీముడు) లొచ్చాయి. రాముని కూతిరికి మళ్ళీ కూతురే పుట్టింది. రాముడు మనుమరాలికి ప్రగతి అన్న పేరుపెట్టాడు. ప్రగతి 5 సం॥ల బిడ్డ. అన్ని తాత పోలికలే. పెద్దా, చిన్న అనే గౌరవము, పలికితే చాలు సంస్కారం పుట్టిపడుతుంది. పసిబిడ్డైన తాత చేసే ప్రతి పనిలోను కాస్తా కూస్తో సాయం చేసేది.

భీమునికి బిడ్డల సంపాదన ఎక్కువ అయ్యేసరికి టెక్కు జాస్తి అయ్యింది. రాముని యింటికి తక్కువగా పోవడం మొదలైట్టాడు. భీముడు తన కొడుకులతో పెద్ద యిల్లు కట్టుదామని అడిగాడు. అందుకు కొడుకులు తండ్రి ఆస్తిని అమ్మ కంపెట్టారు. భీముని భార్య వున్నయిల్లు మాత్రము అమ్మేది వద్దు అని చెప్పింది. భీముడు భార్యమాటలను పెడచెవిన పెట్టి యిల్లుకూడ అమ్మేశాడు. యిల్లుకూడ భీముడు అమ్ముతాడని తెలిసి రాముడు భీముని వద్దకు వచ్చి భీమునితో లేయ్ దుడుకవద్దు. భాగా ఆలోచించుకో పూరిగుడిసైనా ఇది ''నీ స్వంత యిల్లు''. నీ పేరును శాశ్వతంగా నిలబెట్టేది అన్నాడు. అందుకు భీముడు నేను పెద్ద యిల్లు కట్టుతానని నీకు ఓర్పు లేదురా రాముడు అని దెప్పి పొడిచాడు. భీముడు యిల్ల మ్మేశాడు అయితే అయిల్లును వేరేవారి పేరున రాముడే కొనేశాడు. ఈ విషయం భీమునికి తెలియదు.

భీముని కొడుకులు 3 ప్లాట్‌వున్న యింటిలో క్రిందా, పైనవున్న ప్లాట్సను తీసుకొన్నారు. గృహ ప్రవేశం అయ్యి యింటిలో చేరడం అన్ని అయిపోయాయి. అందరి దగ్గరా నా కొడుకులు రెండిండ్లు కట్టారు నాని రెండిండ్లు యిప్పుడు అని విఱ్ఱవీగాడు భీముడు. ఒక సంవత్సం గడిచింది కొడుకులు, కోడండ్లు వుద్యోగాలకు పోవడం వల్ల బిడ్డలను చూచు కొనేదానికి కష్టమైంది. ఇద్దరు కొడుకులు తల్లి తండ్రులను ఒకొ, రొకరిని పంచుకొన్నారు.

బిడ్డలకు బాక్సులు కట్టడం వంట చేయడం ఇంటిపని చేయడం అన్ని భీముని భార్య సుమతి చేస్తుండడం వల్ల అమ్మ, అమ్మమ్మ అని సుమతికి అందురూ విలువిచ్చేవారే. భీముడు పూరిగుడిసలోవున్నప్పుడు అడిగినవన్ని అందిస్తున్న భార్యవున్నందున మహారాజుల మెరిసేవాడు. ఇప్పుడు పెద్ద కొడుకు వద్ద వుండడంవల్ల కారు తుడవడం బిడ్డను స్కూలుకు తీసుకొని వెల్లడం అడిపా దడపా చిన్న పసులు కూడా చేయవలసి వచ్చింది. భార్యను చూసి 6 నెల్లలైయింది. యిప్పుడు భార్య భర్తలు ఇద్దరు బిజి, బిజిగా, పని మధ్యలో సతమతమౌతున్నారు. జవరం రావడం వల్ల, చలికాలంకావడం వల్ల భీమునికి పనిచేయడానికి చాతకొని పరిస్థితి ఏప్పడింది.

ఎప్పుడైతే భీముడు పనిచేయలేక పోయాడొ అప్పుడు కొడుకు కోడండ్లు చీదరించుకొవడం మొలెట్టారు ప్రకాష్ కొడుకు ఒక దినం తనషూ పాలేష్‌సరిగాలేనందున తాతా నువ్వు యూజ్‌లేస్ ఫెలోవి. నువ్వుపైనింటికి వెళ్ళిపో, అమ్మమ్మ అయితే బాగాపని చేస్తుంది అన్నాడు. రేపటినుండి బాగా పని చేస్తాను బాబు అన్నాడు భీముడు. పాలీష్ బాగా లేదని మిస్సు స్కూల్లో తిట్టడంవల్ల తాతా అని కూడ చూడక ప్రకాష్ కొడుకు కోపంతో లిఫ్ట్‌లోనికి దొబ్బేశాడు. పాపం భీముడు అన్నము కూడాతిని వుండలేదు. కోపంతొ ప్రకాష్ కొడుకు లిఫ్ట్ ఆన్ చేయడం వల్ల అది స్టార్ట్ అయ్యింది. అయితే స్టార్ట్ అయిన 3 ని॥లకు కరెంట్ పోయింది. లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది.

అందరు వుద్యోగస్తులు కావడం వల్ల రాత్రి 8 గం॥ల వరకు ఎవ్వరు రా లేదు. భీముని చూచేదిక్కు దివానం లేదు. వయస్తవడం వల్ల, సుస్తుకావడం వల్ల తెలివి తప్పిపోయాడు భీముడు. రాత్రికి తండ్రి ఎక్కడ అని చూచుకొన్న కొడుకులు, భార్య భయం భయంతో భీమున్ని ఆస్పత్రికి చేర్చారు. ప్రొద్ధన తండ్రిని పలకరించి ఎవరిపనులకు వెళ్ళిపోయారు. భార్య ఒక్కటే వుంది ఇల్లు వాకిలి లేసందున అన్నాము నీళ్ళు పెట్టే దిక్కేలేదు. ఈ విషయం తెలుసుకొన్న రాముడు యకా యకిన 12 గంటలకు భోజనం క్యారీయర్ ఆస్పత్రికి వచ్చేశాడు. అన్నము ముఖము చూచి 36 గం॥లు కావడం వల్ల భీముడు గబగబ అన్నం తింటూ కళ్ళనీళ్ళు వస్తుంటే రామున్నే తబ్బుకొన్నాడు. ఏడుస్తూ రాముడు ''నేను రెంటికి చెడిన రేవడ అయ్యానురా''. స్వంత యిల్లు ఏది ? అన్నది నా కర్థమైంది. అంటూ బోరుమన్నాడు. వుండనిరా అంటూ బార్యా భర్తలని యింటికి తీసుకెళ్ళాడు.

రాముడు కూతుర్ని పిలిచి దేవుడి దగ్గర పెట్టిన ఆ బట్టల పెట్టిన పళ్ళెరం తీసుకొరామ్మ అన్నాడు.

బార్య భర్తలను సోఫాలో కూర్చోపెట్టి ఆ పళ్ళెరమునిచ్చాడు. రాముడు ఏమిరాయిదంతా అంటు బట్టలను పైకి తీశాడు. అప్పుడు భీముని యింటి పత్రాలు కింద పడ్డాయి. అవితీసుకొన్న భీమునికి నోటమాట రాక నిశ్చేష్టుడైయాడు. భీముడు రామునికాళ్ళు పట్టుకొని లే నువ్వు ఏన్ని సార్లు స్వంత యిల్లు అమ్మ వద్దు అంటే నేను వినలేదురా నాకు బుద్ధి వచ్చింది. స్వంత యిల్లు ఏది అన్నది నాకు తెలిసోచ్చింది అన్నాడు. ''అన్ని బంధాలకన్న స్నేహబంధము మిన్న'' అంటారు. అని భీముడు మనసులో అనుకొని, రాముడు నువ్వు నా పాలిటి దేవుడు ఆ శ్రీరామ చంద్రుడే రా అంటూ రెండు చేతులెత్తి నమస్కరించాడు భీముడు.

గమనిక–''బడాయికిపోయి బట్టలు పోగొట్టుకొన్నాడు అన్న పెద్దల మాటలు మనమెప్పుడు గుర్తించుకొవాలి. 10 మంది కొడుకులువుండి 10 వేల ఎకరాల ఆస్తివున్న ఈ కలికాలంలో అది తల్లి తండ్రులది కాదు. అర్థ ఎకర భూమి ఒకపూరిగుడిసె స్వంతం అన్నది వుంటే వాడే ఆస్టైస్వర్యవంతుడు. రెండు పూటలకు 1 పూటరిన్న వస్తులున్న స్వంత యిల్లు అనేది వుంటే గౌరవంగా తలదాచుకొన వచ్చును. చచ్చినా శవం తీయ్యడానికి టైంపోయింది అనే మాటకు అవకాశంముండదు.

యిలాంటివారెవరైనా వుంటే దయచేసి, తల్లితండ్రులను బ్లేమ్ చేయవద్దండి. అలాచేస్తె వారిపాపముల పుట్ట ఏదో ఒక నాడు పగులుట అనేది నగ్న సత్యము.

జైహింద్

# స్వంత మనుష్యులు ఎవరు ?

పురుషోత్తంగారిల్లంటేనే ఆవూర్లో అందరికి తెలిసిన శాస్త్రులవారిల్లు.

పురుషోత్తమ శాస్త్రిగారు మహాపండితుడు. వేదాలన్ని అవపోశనము చేశాడు. వాకచ్చాతుర్యములో ఆరితేరినదిట్ట. అయితే అహంభాని. నాకంటే గొప్పవారు ఎవ్వరు లేరు అనే బావన ఆయన నరనరాలల్లో జీర్నించుకుపోయింది.

పురుషోత్తముడు, అంటేపురుషులలో ఉత్తముడు కావాలని పాపం శాస్త్రులవారి అమ్మ అశాగా పెట్టుకొంది. అయితే పురుషులలో అధముడు అవుతాడని అమెకు తెలీదు మరి. అదృష్టానికి కొడుకుకు 5 ఏళ్ళువచ్చేసరికి ఆమె పరలోకం చేరుకొంది. మేనమామ చేరదీసి చదువు, సంధ్యలు నేర్పితన బిడ్డనిచ్చి పెళ్ళి చేశాడు.

పురుషోత్తమగారి బార్య సుచరిత చాలా మంచిది. వివేకము, వినయము, సహనములున్న సుగుణవతి సుచరిత. పేరుకు తగ్గ గుణవంతురాలు. ఒక సంవత్సరం కాలం బార్యను బాగా చూచుకొన్నాడు పురుషోత్తమ శాస్త్రిగారు. ఇంతలో అనుకోకుండా సుచరిత తండ్రి రామనాథంగారు అకాల మరణం చెందారు. చిన్న తనంలోనే తల్లిని పోగాట్టుకొన్న సుచరిత తండ్రిపోయేసరికి ముందువెనక ఎవ్వరు లేనందున దిక్కుతొచని పరిస్థితి ఏర్పడింది.

పురుషోత్తమగారున్న పూరిలో చుట్టుప్రక్కల ఎవ్వరు తెలిసిన శాస్త్రులు లేనందున శాస్త్రిగారిదే ఆడింది ఆట పాడిందే పాట అయ్యింది. శాస్త్రిగారు ఒక చిన్న నవగ్రహ పూజ చేశాడంటే ఆయనయింటికి 6 నెలలకు సరిపడే సామాగ్రులు రావలసిందే. అడిగేదిరాదు. అడుగూడ్డి పెట్టుమన్నారు. అనేరకం. డబ్బే ఆయన ప్రపంచం రామనాథం చనిపోవడంతో శాస్త్రిగారు బార్యను కట్నంకాసులు ఏమి తేలేదనిసాధించడం మొదలెట్టాడు. చెప్పుకొనే దిక్కు దశము లేని పరిస్థితి సుచెరితది. బార్య అందంగా వుండడంవల్ల, అనుమానంతో బార్యను ఎక్కడికి పోనిచ్చేవాడుకాదు. ఎప్పుడూడబ్బుకొసం తద్దినములు, దివసాలకు ఇంటిలోనే వంటచేయించేవాడు. పనిచేసి చేసి అలసిపోయేది సుచరిత. సుచరిత భోజనంచేసేసమయానికి ఏదో ఒక కొట్లాట వెదుకుకొని అన్నిముకూడా తిననిచ్చేవాడుకాడు.

తాను టీవి ప్రోగ్రాంచూస్తూ, సుచరితను ఏదో ఒకపని పెట్టి చేసినదాన్నే సరిగాలేదని, మళ్ళి మళ్ళి దాన్నే చేయించేవాడు. దినదినము శాస్త్రిగారి శాడిజం అంతూపొంతూ లేకుండా అయింది.

''మేడిపండుచూడ మేలిమైవుండు, ప్రొట్టవిప్పిచూడ పురుగులుండు'' అని మేమనగారు చెప్పినట్లు శాస్త్రిగారు అందరు ఎదురుగా వున్నప్పుడు బార్యను ప్రేమగా చుచుకొన్నట్లు నటించేవాడు.

రామనాథంగారు లేకపోవడంవల్లను కట్నంకానులు బార్యనుండి రానందున హటవాదియైన పురుషోత్తం శాస్త్రిగారు బార్యతో సుఖపడడానికి బదులు, బాడిగసుఖానికి, అలవాటుపడ్డాడు, కొంతమంది గ్రామప్రజలు దీన్ని గమనించి శాస్త్రిగారిని ఏకార్యాలకు పిలవటం నిలిపేశారు. ఆదాయం శాస్త్రిగారికి తగ్గింది.

ఇల్లాలిస్థానంలో, వెలయాలుండంవల్ల 3 నెలల కాలవ్యవధిలో వున్నదంతా వూడ్చుకుపోయింది. శాస్త్రిగారు సుచరితకు అన్యాయం చేశాడన్న బాధతో మంచిమనిషియైన సుచరితకు యింటి సామానులన్ని భక్తి శ్రద్దలతో తెచ్చియించ్చేవారు రామనాథంగారి అభిమానులు.

ఇది ఇలావుండగా శాస్త్రిగారివద్ద డబ్బులు కాళీ అయ్యేసరికి వుంచుకొన్న వుంపుడుకత్తె, ఈడ్చికొట్టి బైయటికి దొబ్బేసింది. ఆవూరిలోని బ్రాహ్మణులు కులం చెడ్డవాడని శాస్త్రిని గ్రామ బహిష్కరణ చేశారు. ఎక్కడా పోయేకి లేక వూరివెలపల వున్న చావడిలో చతికలబడ్డాడు భోజనప్రియుడైన శాస్త్రిగారు 3 దినాలు అన్నము, నీళ్ళు లేకపోయేసరికి, ఊపిరి ఆడటానికి వీలులేని స్థితికొచ్చాడు. పశువుల కాపరులు కొంతమంది అదిచూచి ఈ విషయం సుచరితకు చెప్పారు.



మానవత్వంగల సుచరిత యకా, యకిన బండితీసుకొని వచ్చి పనిమనిషి సహాయంతో యింటికి తీసికొచ్చింది. శాస్త్రిగారి పాపాల పుట్ట పండడంవల్ల వచ్చనరెండో దినమే కుడి చేయ్యి కాలు పడి పోడిపాయాయి. శాస్త్రిగారు యింటిలో లేనిసమయాన సుచరిత ఆంటిగారు యింటికి వచ్చినప్పుడు తన గోడంత సుచరిత చెప్పడంవల్ల ఆమెకు కోపంచవచ్చి, వాడు యింటికి వస్తె నేను చెప్పినట్లు చెయ్యి వాణితో మాట్లాడం నిలిపెయ్యి. పనివున్న లేకున్న వాడు పనిచెప్పేకంటే ముందే నువ్వు ఎదో ఒకపని చేస్తువుండు అన్న మాటలు గుర్తుంచు కొన్న సుచరిత వాటిని పాటించింది.

బార్యలో వచ్చిన ఈ మార్పు ఎంత ఆలోచించిన శాస్త్రి గారికి అంతు పట్టలేదు. దినచర్యలు, కాలకృత్యాలు చివరకు తనబట్టలకూడా వేసుకో లేని పరిస్థితికి వచ్చాడు శాస్త్రిగారు. సహనవతియైన సుచరిత అన్ని పనులు చెస్తువుండే గాని, 6 నెలలు గడిచిన 1 మాటకూడ మాటాడలేదు మాటుండి మూగోడైయాడు శాస్త్రి. పిచ్చి పట్టినంతిన పని అయ్యింది. స్త్రీ వ్యమోహంలో, డబ్బుమోహంలో పడి తను యెమిపాగొట్టు కొన్నాడో తెలిసివచ్చింది.

శాస్త్రిగారి మనసులో సంచలనం చెలరేగింది. ఆలోచించడం మొదలెట్టాడు. డబ్బు సుఖం రెండు పొందిన వుంపుడుగత్తె డబ్బులేకపాయేసరికి ఈడ్చి రోడ్డున పడేసింది. అయితే యిల్లాలు రొడ్డనవున్నవాణ్ణి యింటికి తెచ్చి చేరదీసింది. తప్పు తెలుసుకొన్న శాస్త్రి మనోరోగంతో మంచంపట్టాడు. చివరకు డాక్టరకు

డబ్బిచ్చే స్థితిని కోల్పోయాడు. సీరియస్ కావడంతో డాక్టరు ఇప్పుడే పేషంటు అడ్మిట్ కావాలాన్నాడు. దిక్కుతోచని సుచరిత తన మాంగ్యలానిచ్చి సార్ యిది తీసికొని మా అయనకు మేలు చేయండి. మా ఆయన తప్పితే నాకెవ్వరులేరు. అని డాక్టరు కాళ్ళు పట్టుకొంది. డాక్టరు వైద్యంచేయడంవల్ల శాస్త్రిగారు కుదురుకొన్నారు.

సుచరిత మంచితనంవల్ల మళ్ళీ గ్రామ ప్రజలు శాస్త్రాలకని, శకునాలకని శాస్త్రిని అడగడానికి రావడం మొడలెట్టారు. దాంతో శాస్త్రిగారిలో వుండేపొగరు. అహంభావం అన్ని చచ్చిపోయాయి. భార్యను ప్రేమగా చూడడం మొదలెట్టాడు. ఒకకొడుకు కూడాపుట్టాడు.



పురుషోత్తం శాస్త్రీ భోజనం చేసి పడుకొన్నాడు, కాని నిద్రరాలేదు. ''మెదడులో స్వంత మనుషులు–ఎవరు ? ఎవరు ? ఎవరు ? అన్న ప్రశ్న తలను తొలచి వేసింది. చివరకు భార్తకు బార్యకన్న ''స్వంత మనిషి ఎవ్వరూ వుండరు అని నిర్ధారించాడు. ''ఉంచుకొన్నది వుండేవరకే, కట్టుకున్నది కడవరకు అన్న పెద్దలు చెప్పిన మాటను మననం చేసుకొన్నాడు.

గమనిక : యుగాలు మారినా, తరాలు మారినా భారత స్త్రీ భారతీయ సంస్కృతికి అనుబందాలకు, బాందవ్యాలకు, విలువ ఇస్తూనేవుంది. అయితే ఎంతో మంది మగవాళ్ళు కలియుగం అంతానికి వస్తువున్న కసాయివారికి కొదువలేక ఎంతోమంది. ''సుచరితలాంటి అడిబిడ్డలన్ను కష్టపెడుతున్నారు.

ముఖ్యంగా భారతదేశంలో బార్యభర్తల బంధం చాలాపవిత్రమైనదిగా బావిస్తారు. అలాకాక నేడు విద్యజాస్తి అయ్యేకొద్ది డబ్బుజాస్తి అయ్యేకొద్ది వినయము యువతీ, యువకుల మధ్య సశించిపోతువుంది. మేము ఎక్కువ, మేమే ఎక్కువ అన్న అహంతో రోజుకు మూడుసార్లు బట్టలను మార్చినట్లు భార్యలను భర్తలను మార్చేస్తున్నారు. అయితే వారికి కష్టము, నష్టము లేదు. కాని వారికి పుట్టే బిడ్డల పరిస్థితి అన్నచెల్లెళ్ళ బందం చెప్పాలంటే స్కూలులోగాని కాలేజిలోగాని బయట ప్రపంచంలో'' మా అమ్మకు రెండో మొగిడి కూతురు, లేక, మా నాన్నకు మూడో భార్య కొడుకు మేము కజింశు అని చెప్పకొనే పరిస్థితి వచ్చింది. బార్య భర్తలు చిన్న చిన్న తప్పులు చేస్తే దయ చేసి సర్దుకొండి. సర్దుకొని సంసారం చేస్తే దాంట్లో సంతోషం వచ్చేది. అన్నది గన్న సత్యం.

ఒక భర్తతో, ఒక భార్యతో, సర్దుకొని పోలేనివారు 100 పెళ్ళిలు చేసుకొన్న 101 పెళ్ళికి కాచుకో వలసి వస్తుంది.

## ఒక – మంచిమాట

సాయంత్రం 6 గం।। లయనది సావిత్రమ్మ దేవుడిదీపం వెలిగించి పూజ చేసి 'సర్వేజనా సుఖినో భవంతు'' అనుకొంటూ బయటికి వచ్చింది.

ఇంటికి వంటదినుసులు తేవడానికి, కొట్టకు వెళ్ళడానికి బయలుదే రింది. కొద్దిదూరం వెళ్ళేసరికి, జనంక్రిక్కిరిసివున్నారు. దాదాపు 20 వరకు వాహనములు నిలిచివున్నాయి ఇదేమి చోద్యం అని, అంతవరకూ తలదించుకొని వెళుతున్న సావిత్రమ్మ తలఎత్తి చూచింది. అక్కడ ఒక తల్లి ఎడతెరపిలేకుండా వెక్కి, వెక్కి ఏడ్వడం కనబడింది. విషయం ఏమని అడుగగా, ఆమె కొడుకు 12 సం।।ల బాలు 5 రు।।లను తీసికొని అమ్మా పెన్సిలు తెస్తానని చెప్పి వెళ్ళినవాడు ఎంతసేపైనా వాపసురాలేదు. గాభరాపడిన తల్లితండ్రులు బాలు స్నేహితుల యిండ్లకు ఫోనుచేసి అడుగగా, బాలు రాలేదు అని చెప్పారు.



రాత్రంతా కళ్ళకు వత్తులేసుకొని బిడ్డకొసం గేటుదగ్గరే బాలు తల్లి తండ్రులు చతికిల పడ్డారు. అయితే ప్రయోజనం లేకపోయింది.

అందుకని బాలు తండ్రి రమేష్ స్నేహితులు బాలు పోటోలను పెద్దవి గాచేసి అక్కడక్కడ చెట్లకు, కరంట్‌స్థంబాలకు కట్టారు. అందులో బాబు కనబడుటలేదు అని రాసి యింటిఫోను నంబర్ అడ్రస్ వ్రాశారు. పోలీసి కంప్లేంట్‌కూడ ఇచ్చారు. అయితే మహాను భావులైన ప్రజలు పోటోను చూసి అయ్యో చిన్నపిల్లాడు ఎంతవేగర పోయాడు. అనుకొన్నారేగాని క్రిందవ్రా సిన అక్షరాలను గమనించే టైము, సహనము ఎవ్వరికీ లేదు. అందువల్ల ఫలితం శూన్యమైంది. 2 దినాలు గడిచాయి అయితే పిల్లాడి అచూకి దొరకలేదు. భయంతో, కంగారుతో, దుఃఖములో మునిగిపోయిన అతల్లి, నిద్రాహారాలు మానేసింది.

సావిత్రమ్మకు, ఈ విషయం తెలిసింది. అంతే సావిత్రమ్మ 1 రూపాయి అమ్మవారికి ముడుపన్ను కట్టి అమ్మా। తల్లి బిడ్డలను ఒకటి చెయ్యి అని గద్దద స్వరంతో ప్రాధేయ పడుతు వేడుకొంది. రాత్రి 9 గం।। లైన యింకా బిడ్డ అచూకి తెలియలేదు.

రోజు అడుతూ తమజతలో వున్న బాలు కనబడపోయేసరికి, బాలు స్నేహితులకు మనసులలో భయం గుబులు చోటుచేసుకొన్నాయి.

ఆ వీధిలోని యిరుగు, పొరుగు యిండ్లలో కూడా అలజిడి చెలరేగింది. సావిత్రమ్మకు ఏమిచేఆయలో దిక్కుతోచలేదు. అయితే అకుటుంబాన్ని, ఓదార్చలని నిశ్చయించుకొంది. 5 సం।।నుండి అవీధిలో వున్నావారికి, వారిల్లును చూచివుండలేదు. ఎందుకంటే సావిత్రమ్మకు యిండ్లు రోడ్లు తిరిగే అలవాటులేదు.

దాదాపు 10 గంటల రాత్రి అయ్యింది. యింకా బిడ్డరాలేదు. వెంటనే సావిత్రమ్మ వారిల్లు తెలుసుకొని, బాలు యిల్లు చేరుకొంది. సావిత్రమ్మ ఎవరో తెలియనివారు ఆశ్చర్యముతో చూస్తున్నారు. సావిత్రమ్మ పిల్లాడి తల్లిని దగ్గరికి తీసికొని అమెచెయ్యి తన చెయ్యిలోవుంచుకొని పాపా। ఎడువద్దమ్మ, నీబాబు నీకు రేపు చిక్కతీరుతాడు. మీరు చాలా మంచివారు. భగవంతుడు మంచివారికి కష్టాలు పెట్టిన అన్యాయంచేయడు. నువ్వుభయపడవద్దు, అని సావిత్రమ్మ తన చేతితో బాలూ తల్లిని తలమీద నిమిరి, బుజం తట్టి దైర్యం చెప్పింది.

బాలు తండ్రి రమేష్ సావిత్రమ్మ చేతులు పట్టుకొని, అమ్మ మీరు దేవతలా వచ్చారు. మా భార్యను కొంచము ఓదార్చండి అని ప్రాధేయపడ్డాడు. అప్పటికే 10.30 ని॥లు అయినది. యింటిలో సావిత్రమ్మ బిడ్డలకు భోజనంకూడా పెట్టివుండలేదు. సావిత్రమ్మ మాటలువిన్న, బాలు తల్లి దాదాపు సావిత్రమ్మతొ డపైన పడుకొనివుంది. సావిత్రమ్మ మాటలద్వరా, బాలు తల్లి తండ్రులకు దైర్యంరావడం, వారిముఖకవళికలలో మార్పురావడం, గమనించిన సావిత్రమ్మ విధిలేక అక్కడే కూర్చొంది. అమ్మాపోలీసు కంప్లేంట్ యిచ్చిన 3 దినాలైనా యింకా బిడ్డ కనబడలేదు. మీరు మా బిడ్డదొరకు తాడని ఒక మంచి మాట చెప్పారు. మీరు చెప్పిన ''ఒక మంచి మాట'' మీద మాకు నమ్మకం కుదిరింది అన్నారు.



సావిత్రమ్మ వారితో, మీరు టి.వి.చ్యానల్‌లోగాని, లేదా ఒక ఆటో తీసికొని బాలు స్నేహితులను యిద్దరిని జతలో వుంచుకొనిన, బాలు అమ్మతో యిలా, బాబు బాలూ మేము నిన్ను అరిచెల్లేదు, కొట్టల్లేదు తిట్టల్లేదు, నువ్వు యింటికి వచ్చేయి. అని ప్రాధేయ పడుతూ పిలవమంది. అయితే బాలు తల్లి, తండ్రులు మధ్య తరగతివారు కావడం వల్ల, సావిత్రమ్మ వారితో మా కారు కావలసివస్తె తీసుకొండి ఫ్రీగా, డ్రవర్‌ను పెట్టుకొని బిడ్డను అన్ని చోట్ల వెతకండి అని చెప్పింది.

ఆవిషయంవిన్న బాలు తల్లి తండ్రులు సంతోషపడ్డారు. రాత్రి 11 గం॥లు కావడంతో నాల్గిండ్లకు ప్రక్కనేవున్న యింటికి 3 ని॥ల్లో యిల్లు చేరుకొంది సావిత్రమ్మ. ఎప్పుడు ఎక్కడికి వెళ్ళని అమ్మయింకా రాతేదని సావిత్రమ్మ బిడ్డలు అమ్మ కోసం ఎదురు చూస్తువుండిరి.

సావిత్రమ్మ గబ, గబ, చపాతీలు చేసి బిడ్డలకు అన్నం పెట్టింది. అయితే సావిత్రమ్మకు అన్నము తినాలని పించలేదు. కారణం పిల్లాడి తల్లి తండ్రులు పుపాసంతో వున్నారు, సావిత్రమ్మ బిడ్డచిక్కు తాడని గట్టిగా చెప్పి వచ్చింది, కాని సావిత్రమ్మకు భయం చుట్టుకొంది. బాలు చిక్కుతాడో లేడో నన్న అనుమానం. అందుకు కారణం స్కూలలో హోమ్‌వర్క్‌చేయలేదని మిస్సులు, స్కూలులో మాకవమానమైందని తల్లి, తండ్రులు తిట్టికొట్టడం, అరచడం.

అమ్మవారినే నమ్ముకొన్న, సావిత్రమ్మ దాదాపు 12.30 గంటలవరకూ అమ్మవారి ముఖమునే చూస్తూ కళ్ళనీళ్ళతో అభిషేకం చేసింది. సావిత్రమ్మ పడుకొందేగాని నిద్రపట్టలేదు. తెల్లవారడంతో హడా, విడిగా ఆమె యింటిపనిలోనికి దూసుకు పోయింది.

ఇంట్లో పనిచేస్తూవుందేకాని, మనసు ఆమె దృష్టిపిల్లవాని రాకపైనేవుంది. ఆదినం గురువారం కావడంతో సిర్ధి సాయిబాబాస్వామికి కూడా బిడ్డ కోసం ప్రార్థించింది. ఏమి తినాలనిపించలేదు. కాలు గాలినపిల్లిలా ఆటు, ఇటు తిరుగుతువుంది.

దాదాపు 4 గంIIల సమయం అయ్యింది. పిల్లాడు దొరికాడన్న వార్తవిని, తల్లిదండ్రులు పిల్లాడిని యింటికి తీసుకొని వచ్చారు. ఈ విషయం తెలుసుకొన్న సావిత్రమ్మ ఆనందానికి అవధులులేవు. బాలు తల్లి, తండ్రులు వారి స్నేహితురాలితో అమ్మయిల్లు తెలీదు. రాత్రి అమ్మ, అమ్మవారిలాగ వచ్చి మాకు ''ఒక మంచి మాట'' చెప్పి ధైర్యాన్నిచ్చింది. మూడు దినములునుండి నిద్రలేని మేము రాత్రి ధైర్యంతో నిద్రపోయాము. మాతరవున దన్యవాధాలు చెప్పమని సరస్వతిని, సావిత్రమ్మ యింటికి పంపారు అమ్మామీ మేలు ఎన్నటికి మరువలేము.

మీరు చెప్పిన ఒక మంచి మాట ఈ కుటుంబాన్ని కాపాడింది. నన్ను పిలచివారు బిడ్డ దొరకిన సంబరంకన్నా మీగురించి అందరికీ చెప్ప కొంటున్నారు. అమ్మ మీరు చెప్పిన ''వల్లనే పిల్లాడు దొరికాడు అని చెప్పి వెళ్ళిపోయింది.

అంతవరకూ స్కూల్ మిస్సులు మీద, బాలు తల్లి, తండ్రుల మీద కోపం, ఆక్రోషం వున్న సావిత్రమ్మ రాత్రి ఎప్పుడౌతుందా అని కాచుకు కూచింది. రాత్రి అయింది, యింట్లో భర్తకు, బిడ్డలకు చెప్పి, పిల్లవాడిని మాట్లాడివస్తానని బాలుయింటికి వెళ్ళింది.

సావిత్రమ్మ వెళ్ళేసరికి బార్యాభర్తలు కుటుంబ సభ్యులందరూ ఒక సారిగా సావిత్రమ్మ వద్దకు వచ్చేశారు. సంతోషంగా సావిత్రమ్మ చేతులు పట్టుకొన్నారు. వారికళ్ళలో పిల్లవాడు చిక్కాడన్న ఆనందం మెఱుపులా కనిపించింది.

సావిత్రమ్మ బాలూను తన వడిలో కూర్చో పెట్టుకొని, బాలూ మీ మిస్సులు, మీ అమ్మనాన్నలు మీకు మంచి మార్కులు రావాలని, నీభౌవిష్యత్తు బాగుండాలని అరిచారునాన్నా. నువ్వు ఎవ్వరికీ బయపడవలసిన పనిలేదు. ఇకమీదట నీకు ఏదైనా సమస్య వస్తె నన్నడుగు. నీకేమి కావాలన్న నేను తీసిస్తాను. తెలియనిది చెప్పిస్తాను, అంది.

బాబూ, బాలూ మనకు, వస్టు ర్యాంక్ వద్దు. ఈ సారి కష్టపడి 20కి 16 మార్కులు తెచ్చుకో నాయినా చాలు. నేను మి మిస్సులకు చెప్పతాను నిన్ను అరచొద్దని. అని చెప్పి బాలూను ముద్దు పెట్టుకొని ఆలింగనం చేసుకొంది సావిత్రమ్మ. అంతే బాలుకళ్ళలో నీళ్ళుకార్చుతు బిగబట్టు కొన్న పుపిరిని ఒక సారిగా వదిలాడు. బాలు మనస్సంతా తేలిక పడింది. సావిత్రమ్మ తన పర్సు నుండి 100 రు॥ తీసి యిది తీసికో బాలు నీకు నాఘస్టు గిఫ్టు. నువ్వు యింటికి తిరిగి వచ్చినందులకు, యింకెప్పడూ యిల్లు విడచి పోకూడదు ప్రామీస్ అంది. బాలు వెంటనే తన చెయ్యిని సావిత్రమ్మ చేతిలో పెట్టాడు.

సావిత్రమ్మ బాలును తన దగ్గర కోర్చో పెట్టుకొని, బాలూ తల్లి, తండ్రులను దగ్గరికి పిలిచింది. సావిత్రమ్మ వారితో ''ఏమ్మ మీకు బుద్ధివుందా ? మార్కులు తక్కవ వస్తే, మీరు దగ్గర కూర్చో పెట్టి, ఒకటికి, రెండు సార్లు చదివించాలి. మంచి మాటలతో మందలించాలి. అది విడిచి యింట్లో మీ ప్రిస్టేజ్ పోతుందని మీరు, స్కూలుకు, ర్యాంకులు రావాలని మిస్సులు, వాణి యోగ్యతను వాణి సమస్యలను తెలుసుకోక పనిష్మెంట్ యిసా మని మిస్సులు బెదిరించడం, కొట్టి చంపేస్తామని తల్లితండ్రులు మాట్లాడి అమానుషంగా ప్రవర్తిస్తే ఆ పిల్లవాడి పరిస్థితి ఏమి ? వాణిగోడు ఎవ్వరితో

చెప్పుకోవాలి, తల్లీ, తండ్రివుండి బయంతో యిల్లువిడవి 3 దినాలు బస్టాండ్లో ఒక అనాథలా వుండేలా చేశారు మీరు. ఇంకోసారి యిలా జరి గితే నేనే మీ మీద పోలీస్ కంప్లేంటు యిస్తాను జాగ్రత్త ? అంది.

మనిషికున్న చేతి 4 వ్రేళ్ళు ఒక మాదిరిగా వుండవు కదమ్మా. బిడ్డలు అంతే. యింకెప్పుడు బిడ్డ యిల్లువిడచి పెట్టి పోయే పరిస్థితి తెచ్చుకొకండ అని చెప్పింది.

బాలు, అమ్మనాన్నలు బాలూను దగ్గరగా తీసుకొని కళ్ళనీళ్ళు తుడుకొంటు అమ్మా, ఇంకెప్పుడు యిలాచెయ్యము, మీరు మాకు బుద్ధి వచ్చేలా ''మంచిమాట చెప్పారు అని వారు, బాలూతో సహా సావిత్రమ్మకు పాదాభివందనం చేశారు.

రమేష్ బార్య, బిడ్డలను పరామర్శించడానికి రెండు, మూడు కుటుంబాల సభ్యులు యిదంతా చూచారు. విన్నారు. దాంతో వారిమన సులలో సంచలంనం చెలరేగింది. మనముకూడా యింకెప్పుడు యిలాంటి తప్పను చేయకూడదు అనుకొంటు వెళ్ళి పోయారు.

గమనిక–ప్రతి విద్యార్థికి, భగవంతుడు ఒకవిధమైన టాలెంటను యిచ్చివుంటాడు. తల్లి తండ్రులు తమ బిడ్డలన్ను డాక్టర్లు, ఇంజినిర్లు, కల్టకర్లే కావాలనుకో కూడదు. బిడ్డల మనస్సులను గ్రహించి. వారి యిష్టా యిష్టాలను గుర్తించి వారిని చదివిస్తే, వారు ఖచ్చితంగా  మంచి స్థాయికి ఎదుగుతారనేది నగ్నసత్యము. అలాకాక మా సూక్కలు స్టేట్ ఫస్తురావాలి, సెంట్‌పర్‌సెంట్ రిజల్ట్‌రావాలి అని స్కూలు మిస్సులు మాకొడుకు ఫస్తు, సెకెండు ర్యాంకులోనే  పాసవ్వాలని బిడ్డలను బయపెడుతు, చిత్రహింసలు చెసుకొవడం అనేది ముమ్మటికి నిజము.

ఎంతో మంది తల్లి, తండ్రులు, టిచర్చు పసిబిడ్డలైన విద్యార్థిని విద్యార్థులను (అన్ని ఎజులలో) మానసిక వత్తడికి గురిచేసి, ఆత్మహత్యలు చేసు కోడానికి, తల్లి తండ్రులుండి, అనాధ బిడ్డలుగా మారడానికి కారణ భూతులగుతున్నారు.

దయచేసి యిలాంటి ధారుణ కృత్యాలను ఆ పండని, నేను బిడ్డలంకు అమ్మమ్మగాను, మీకు శ్రేయోభిలాషిగాను మనవిచేసుకొంటున్నాను. అలా చేయకుంటే తల కొరివిపెట్టడానికి  మీకొడుకులు లేకపోగా. మీరుబ్రతికుండగానే మీచేత్తో నే మీరే కొరివి పెట్టుకొపని వస్తుంది అప్పుడు మీరు బ్రతికుండి జీవ స్పవములా వుండవలసి వస్తుందని తెలుసుకొని ప్రవర్థించండి.

ఈ నాటి పిల్లలు సర్వ సామాన్యులు కారు. వారికి మిస్సుల మీద, టీచర్ల మీద ద్వేషము క్రోదము వచ్చిందో, వారు చేతిలో వున్న మొబైల్సను ఆన్ చేసి ఆన్‌లైన్‌లో పోలిస్ స్టేషన్‌కు ఇన్‌ఫర్‌మేషన్ యిచ్చి పాఠ శాలలు మూతపడేలా చేసే ప్రమాధంవుంది అప్పుడు మీ పరిస్థితులు ఎలా వుంటుందో ఒక్క సారి వూహింకొని మసలుకొండని తెలియ చేస్తున్నాను.

జైహింద్

.....................





## Brief sketch of Yammanuru Vijayashree

Yammanuru Vijayashree is poet with progressive ideas and radical thinking. She was born on 12th Sep, 1957 in a small village named Kondapuram in Anantapur district of Andhra Pradesh. She hails from a progressive thinking and social oriented family background. She did her BA (Honors) in Telugu. From her young age she has a fascination for poetry and some of her songs are selected for cultural events at Sydney Telugu Association. She is dexterous in writing poems both in Kannada and Telugu. Her major books published under the banner of Kinege are "Yammanuru Subhashitamulu mariyu Vijaya Gitikalu" and "Yammanuru Subhashithagalu". Her Hindu Festivals with Indian Culture both in Telugu & Kannda and short story book also both in Telugu & Kannda. Kannada Subhashita & Kannada Stories Books are published by Vijayashree publications.

E-mail : vijayshree57@gmail.com
Ph. : 9739525822, 8050470181

Free of Cost